# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




వినయంలేని విద్య
సుగుణంలేని రూపం
ఉపయోగం కాని ధనం
శౌర్యంలేని ఆయుధం
ఆకలిలేని భోజనం
పరోపకారం చేయని జీవితం వ్యర్థం


తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | గురువారం | 12.12.2024 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం




# కాంగ్రెస్ సర్కార్ వల్ల
# అన్నదాతల అరిగోస

## చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారు

- ఆడబిడ్డల నుంచి ప్రతివర్గం అరిగోస పడుతోంది
- ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతిపాలు
- మీ తీరు చూసి రాష్ట్ర ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు
- సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ
- ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- రాహుల్‌కి కేటీఆర్ బహిరంగ లేఖ



హైదరాబాద్, ప్రజాభూమి

చేతి గుర్తుకు ఓటేస్తే చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోందని అన్నారు. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారని మండిపడ్డారు. సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ.. ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా అని ప్రశ్నించారు. ఈ మేరకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ పేజి తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చి చెప్పారని కేటీఆర్ అన్నారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేసి సీఎం చేతిలో తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్రే వహిస్తారా అని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్లుగా సాగుతున్న మీ పాలన తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువు చేసిందని విమర్శించారు. గత పదేళ్లలో తాము తెలంగాణ పునర్నిర్మాణంపైనే దృష్టి పెట్టాం తప్ప.. పనికిమాలిన ఆలోచనలు చేయలేదని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని, రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు, ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపాడని మండిపడ్డారు. సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం అని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు..సరిగ్గా ఏడాది క్రితం కొలువుదీరిన మీ కాంగ్రెస్ సర్కారు తెలంగాణను ఆగం చేయడమే కాకుండా తెలంగాణ అస్థిత్వాన్ని కూడా దెబ్బతీస్తోంది. చేతకాని, మతిలేని ముఖ్యమంత్రిని తెలంగాణ నెత్తిన రుద్ది మీరు చేతులు మిగతా 2లో...

# 2026 జూన్ నాటికి భోగాపురం
# విమానాశ్రయం పూర్తి

- విమానాశ్రయాల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషి
- మరో పదేళ్లలో దేశంలో 50 ఎయిర్ పోర్టులు
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి



హైదరాబాద్, ప్రజాభూమి

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం విమానాశ్రయాల అభివృద్ధికి కృషి చేస్తుందని, మరో పదేళ్లలో దేశంలో 50 ఎయిర్ పోర్టులు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. 2026 జూన్ నాటిక భోగాపురం విమానాశ్రయం పూర్తవుతుందని పేర్కొన్నారు. శంషాబాద్‌లోని నోవాటెల్‌లో బుధవారం జరిగిన ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో రామ్మోహన్ నాయుడు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి వెనుక ఏపీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఉందన్నారు రామ్మోహన్ నాయుడు. దాదాపు రెండు దశాబ్దాల కిందట 5 వేల ఎకరాల భూసేకరణ అంటే మామూలు విషయం కాదన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులపై ఫోకస్ చేస్తోందన్నారు. అయితే ఇందుకు చంద్రబాబు ప్లానింగే కారణం అన్నారు. ఇంకా చెప్పాలంటే దేశంలోని ఐటీ విప్లవం వెనక టీడీపీ అధినేత చంద్రబాబు కృషి ఉందన్నారు. ఐటీ ద్వారా దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు నమ్ముతారని ఆసక్తికర వ్యాఖ్యలు మిగతా 2లో...

# రాజీవ్ సివిల్స్
# అభయ హస్తం సాయం

- యూపీఎస్సీ మెయిన్స్‌లో 20 మంది ఉత్తీర్ణత
- మెయిన్స్‌లో ఉత్తీర్ణులకు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు




హైదరాబాద్, ప్రజాభూమి

యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్-2024 పరీక్ష ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మొదటిసారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసింది. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్స్ అభ్యర్థులకు చెక్కులు పంపిణీ చేశారు. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్ ఫలితాల్లో విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ , బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన మిగతా 2లో...

# ముత్యాలమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం

- పాల్గొన్న మంత్రులు



హైదరాబాద్, ప్రజాభూమి

సికింద్రాబాద్ కుమ్మరి గూడలోని శ్రీముత్యాలమ్మ గుడిలో అమ్మవారి పునఃప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై ప్రత్యేక పూజలు, హెూమాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గతంలో సికింద్రాబాద్ ఆలయంలో జరిగిన సంఘటన దురదృష్టకరమని.. వెంటనే ప్రభుత్వం స్పందించి స్థానిక మిగతా 2లో..

# అధికారం వస్తుందని
# పగటి కలలు కంటున్నారు

- కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు
- బీఆర్ఎస్ మానసికస్థితి ఏమిటో తెలుస్తోంది
- తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం
- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు

హైదరాబాద్, ప్రజాభూమి

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు వెళ్లవద్దని కేటీఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారని, దీంతో బీఆర్ఎస్ మానసిక స్థితి ఏమిటో తెలుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ప్రభుత్వం శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో శ్రీధర్ బాబు ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ... ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందన్నారు. కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని, అందుకే నాలుగేళ్లలో అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఇందిరాగాంధీ, మిగతా 2లో...



# కొండాపూర్ ఫ్లైఓవర్, గచ్చిబౌలి రోడ్డు
# విస్తరణ నిధులు పెంపు

- రూ.446.13 కోట్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ



2లో

# 2026 జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయం పూర్తి

మొదటిపేజీ తరువాయి

చేశారు. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. 'దేశంలో విమానాశ్రయాల నిర్వహణలో బెస్ట్ టెక్నాలజీ వాడుతున్నాం. తాజాగా ఏఐ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించాను. దేశ వ్యాప్తంగా 24 విమానాశ్రయాల్లో డిజియాత్ర టెక్నాలజీ వినియోగిస్తున్నాం. ఎయిర్‌పోర్టులు అంటే కేవలం రవాణా సౌకర్యం కాదు. అది ఎందరికో ఉపాధి సైతం కల్పిస్తున్నాయి. ఎయిర్‌పోర్టులో డేటా అనలటిక్స్ వినియోగించి మరింత మెరుగ్గా సేవలు అందిస్తాం. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో విమానయాన మంత్రిత్వ శాఖ వేగంగా అభివృద్ధి చెందుతోంది. మన అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థలో మార్పులు, టెక్నాలజీ వినియోగం కారణంగా ప్రపంచ దేశాలు భారత్ వెట్కపు చూస్తున్నాయి. తెలంగాణలో వరంగల్ విమానాశ్రయంతో పాటు, ఏపీలోని భోగాపురం ఎయిర్‌పోర్టులను త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నాం. 2026 జూన్ కల్లా భోగాపురం విమానాశ్రయం పూర్తి చేస్తాం. విమానాశ్రయంలో ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభించడం ఒక మైలు రాయి' అని అన్నారు. విమానాశ్రయాల సౌత్ అండ్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ ఎస్‌జీకే కిషోర్ ఈ ఫీచర్ గురించి మాట్లాడుతూ.. మా కొత్త ఏఐ-ఎనేబుల్డ్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్, ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ పనులను ఆధునీకరించడంలో, ప్రయాణీకులకు మెరుగైన సేవల్ని అందిస్తుంది. రియల్ టైమ్ డేటా విశ్లేషణ, ప్యాసింజర్స్ వెయిటింగ్ టైమ్ తగ్గించనున్నాం. మెరుగైన భద్రతా సేవలు లభిస్తాయి. భారత్‌లో 73 శాతం ఈ-కామర్స్, టెక్ స్టార్టప్‌లు ఏఐ, వెబ్ 3.0 అప్లికేషన్‌ల ఉద్యోగాల వైపు మొగ్గుచూపుతున్నారని నివేదిక వచ్చిందని తెలిపారు.

# రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం

మొదటిపేజీ తరువాయి

కడారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్దిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల ఆంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రామ్టెంకి సుధాకర్ సివిల్స్ మెయిన్స్ క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు. తెలంగాణ నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజ యం సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులందరికీ సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలి పారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహా యం అందజేసిన వారిలో 20 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు ఎంపిక కావడం పట్ల సీఎం అభినం దనలు తెలిపారు. తెలంగాణ నుంచి ఎక్కువ మంది సివిల్స్ సాధించేలా తదుపరి దశ ల్లోనూ అభ్యర్థులు రాణించాలని సీఎం ఆకాంక్షించారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి మరో రూ.లక్ష అందిస్తామని సీఎం గతంలో హామీ ఇచ్చారు. యూని యన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఎగ్జామ్ 2024 ఫలితా లను మంగళవారం విడుదల చేసింది. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ లో చూసుకోవచ్చు. మెయిన్ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇప్పుడు ఇంట ర్వ్యూ రౌండ్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూ షెడ్యూల్ ను త్వరలోనే వెబ్‌సైట్‌లో విడుద ల చేయనున్నారు. అభ్యర్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రధాన కార్యాలయం, ధో ల్పూర్ హౌస్, షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ-110069లో ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుంది.

# అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారు

మొదటిపేజీ తరువాయి

రాజీవ్ గాంధీ విగ్రహాలను ఎవరూ తొలగించలేరన్నారు. ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు రావొద్దని కేటీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# కొండాపూర్ ఫ్లైఓవర్, గచ్చిబౌలి రోడ్డు విస్తరణ నిధులు పెంపు

హైదరాబాద్, ప్రజాభూమి

హైదరాబాద్ నగరంలోని కొండాపూర్ వైపు నుంచి ఓఆర్ఆర్ వరకు ఆరు లేన్ల ఫ్లైవర్ (ఇరు వైపుల) నిర్మాణం, గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ నుంచి గ్యాస్ కంపెనీ గుండా గచ్చిబౌలి జంక్షన్ వరకు 120 అడుగుల మేర రోడ్డు విస్తరణ పనులకు గతంలో మంజూరు చేసిన రూ.435 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. రూ.11.13 కోట్ల మేర స్వల్పంగా పెంచి మొత్తం రూ.446.13 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ విజ్ఞప్తిని జాగ్రత్తగా పరిశీలించిన అనంతరమే గతంలో మంజూరు చేసిన నిధులను సవరించినట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఆర్థిక శాఖ అనుమతితో ఈ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు వివరించింది. ఈపీసీ (ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్) మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్మాణ పనులు చేపట్టనున్నట్టు పేర్కొంది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిర్మాణ పనులకు అవసరమైన తదుపరి చర్యలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తీసుకుంటారని వివరించింది. కాగా 'వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం' (ఎస్ఆర్‌డీపీ) కింద ఈ ఫ్లైఓవర్, రోడ్డు విస్తరణ పనులను గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్మించనుంది. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే మొదలుకానున్నాయి. ఈ నిర్మాణాలకు పూర్తయితే నగరవాసులకు ట్రాఫిక్ కష్టాలు మరింత తగ్గనున్నాయి.

# ముత్యాలమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి

శాసన సభ్యుడి విజ్ఞప్తి మేరకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విగ్రహ పునఃప్రతిష్ఠ చేయడం జరిగిందన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందజేసే విధంగా వేద పండితులతో పునఃప్రతిష్ఠ చేసుకొని దేవదాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎక్కడైనా దేవాలయాలు, ప్రార్థన మందిరాల పట్ల రాజకీయం చేయడం మంచిది కాదని హితవు పలికారు. ఆ ముత్యాలమ్మ వారికి రెండు చేతులు జోడించి ప్రజలంతా సుఖ సంతోషాలతో.. ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. దేవాలయాలను కాపాడుకోవాలి.. విద్రోహం జరిగినపుడు అందరం కలిసి ఎదుర్కోవాలి కానీ రాజకీయాలు తగదు అన్నారు. ప్రజల విశ్వాసం కాపాడేలా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం ముత్యాలమ్మ ఆలయంలో మంత్రి కొండా సురేఖ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని అమ్మవారి ఆలయాన్ని ప్రభుత్వ ఖర్చుతో నిర్మించడంతో పాటు.. పంచలోక విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కొంతమంది రాజకీయ లబ్ధికోసం మత విద్వేషాలను రెచ్చగొట్టడం మానుకోవాలని హెచ్చరించారు. శ్రీ ముత్యాలమ్మ తల్లిని బీజేపీ ఎంపీ ఈటెల దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ ధర్మానికి వ్యతిరేకంగా ఆలయంపై దాడి చేసిన వారిని ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల అరిగోస


మొదటిపేజీ తరువాయి

దులుపుకోవడంతో అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోంది. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం దాకా సంక్షోభంలో కూరుకుపోతోంది. ఎన్నికల టైంలో మీరు ఊరురా తిరిగి ఊదరగొట్టిన గ్యారెంటీలన్నీ గారడీలేనని మీ ఏడాది పాలన చూస్తే అర్థమైపోయింది. మీరు చేసిన డిక్లరేషన్ల పట్ల మీకే డెడికేషన్ లేదని అక్షరాలా రుజువైపోయింది. మేనిఫెస్టోలో మీరిచ్చిన 420 హామీలు.. కాంగ్రెస్ చీటింగ్ చాప్టర్ లో భాగమేనని తెలంగాణ సమాజానికి తెలిసిపోయింది. గాలి మోటర్లో వచ్చి గాలిమాటలు చెప్పి ఏడాదిపాటు పత్తా లేకుండా పోయిన మీకు, మీ పార్టీకి తెలంగాణ పట్ల రవ్వంత కూడా బాధ్యత లేదని తేలిపోయింది. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కనీసం కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు. సీఎం ఢిల్లీకి పంపే మూటలపై మీకున్న శ్రద్ధ, మీరు ప్రజలకు మీరిచ్చిన మాటపై లేకపోవడం నయవంచన, ద్రోహం కాక మరేంటి. ఏడాది పాలనలో ఏ పేజీ తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చిచెప్పారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం చేతిలో తెలంగాణ బతుకుచిత్రం ఛిద్రమవుతుంటే మీరు ప్రేక్షకపాత్రకే పరిమితమైన వ్యవహారంపై ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది. దేశానికే వెన్నుముక అయిన రైతన్నకు వెన్నుపోటు పొడిచిన దుర్మార్గపు పాలన మీది. కాంగ్రెస్ కు అధికారమిస్తే ఏక కాలంలో రైతులందరికీ డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట నీటిమూటే అయ్యింది. రుణమాఫీకి రూ.49,500 కోట్లు అవసరమైతే తూతూమంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు. అది కూడా నాలుగు విడతలుగా ఊరించి ఊరించి ఉసూరుమనిపించడంతో.. ఇప్పటికే దాదాపు 620 మంది రైతులు తెలంగాణలో ఆత్మహత్యలు చేసుకున్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రిలో చలనం లేదు.. కాంగ్రెస్ సర్కారులో కనీస మానవత్వం లేదు. బీఆర్ఎస్ హయాంలో అప్రతిహతంగా కొనసాగిన పెట్టుబడి సాయానికి కాంగ్రెస్ రాగానే బ్రేకులు వేశారు. బీఆర్ఎస్ సిద్ధం చేసిన రైతుబంధు నిధులను ఒకసారి విడుదల చేశారే తప్ప.. ఏడాదైనా మీరు చెప్పిన రైతుభరోసాను అసలు మొదలే పెట్టలేదు. వానాకాలం సీజన్ లో పెట్టుబడి సాయాన్ని మొత్తానికే ఎగ్గొట్టి రైతాంగాన్ని నిలువునా ముంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, కౌలు రైతులకు కూడా రైతుభరోసా కింద 15 వేలు, రైతు కూలీలకు 12 వేల చొప్పున ఇస్తామన్న హామీకి ఏడాదైనా అతీ గతీ లేదు. ఎన్నికల ప్రచారంలో వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని నమ్మబలికి, తీరా గద్దెనెక్కాక సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కిన మీ సన్నాసి ప్రభుత్వ నిజస్వరూపాన్ని రైతులు అర్థం చేసుకున్నారు. కాంగ్రెస్ ను నమ్మితే రైతుకు గోస తప్ప భరోసా లేదని తొలి ఏడాది పాలనలోనే తేల్చి చెప్పారు. బోనస్ మాట దేవుడెరుగు కనీసం పంట కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధర లేక "సాగు" మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయింది. విత్తనాలు, ఎరువుల కోసం మళ్లీ క్యూలైన్లో చెప్పులు, పాసు పుస్తకాలు పెట్టే దుస్థితి తెచ్చిన కాంగ్రెస్ సర్కారును చూసి అన్నదాతలు అసహ్యించుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్ వేసి.. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మీరిచ్చిన హామీ గంగలో కలిసిపోయింది. ఈ ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భర్తీ చేసిన ఉద్యోగాలు కేవలం 12,527 మాత్రమే. అంటే తెలంగాణ యువతకు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అక్షరాలా 1,87,473 ఉద్యోగాలు బాకీ ఉందనే విషయాన్ని తెలంగాణ యువత మరిచిపోలేదు. యువతకు ఇస్తామన్న 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఏమయ్యాయని తెలంగాణ సమాజం మిమ్మల్ని సూటిగా ప్రశ్నిస్తోంది. ఇక అశోక్ నగర్ లో నిరుద్యోగులతో ఫోటోలకు ఫోజులుకొట్టి అడ్రస్ లేకుండా పోయిన మీరు కూడా కాంగ్రెస్ చేసిన మోసంలో భాగస్వాములేనని యువత బలంగా నమ్ముతోంది. ఎన్నికల ప్రచారంలో ఆడబిడ్డలకు అరచేతిలో వైకుంఠం చూపించి నిలువునా మోసం చేశారు. అరకొరగా నడిచిన ఫ్రీ బస్సు స్కీమ్ తప్ప మహిళలకు ఒరిగిన ప్రయోజనం ఒక్కటీ లేదు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ .2500 హామీకి 365 రోజులు గడిచినా మోక్షం లేదు. నయా పైసా ఇచ్చే దిక్కులేదు కానీ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మీ ఢిల్లీ పార్టీ చేసిన ప్రకటనలోని డొల్లతనాన్ని తెలంగాణ ఆడబిడ్డలు పసిగట్టేశారు. కల్యాణలక్ష్మి పథకానికి తోడు తులం బంగారం ఇస్తామని మభ్యపెట్టి.. చివరికి అసలు పథకానికి కూడా ఎసరు పెట్టిన దగుల్బాజీ పాలన మీది. ఏడాది కాలంగా కల్యాణలక్ష్మి సాయం అందని పేద తల్లిదండ్రులు కాంగ్రెస్ కు శాపనార్థాలు పెడుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఇచ్చే పెన్షన్లను 4 వేలకు పెంచుతామని, దివ్యాంగుల పించన్ ను 6 వేలు చేస్తామని ఇచ్చిన హామీ ఏడాదైనా అమలు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ దగాకోరు విధానాలకు నిదర్శనం. ఇచ్చే పింఛన్లలో కూడా రెండు నెలలు ఎగ్గొట్టి నిరుపేదల నోటికాడి బుక్కను లాగేసుకున్న కాంగ్రెస్ సర్కారుకు వారి పాపం తగలక మానదు. హైడ్రా పేరిట హంగామా సృష్టించి నిరుపేదలకు నిలువ లేకుండా చేసిన పాపం మీ కాంగ్రెస్ పార్టీని ఎప్పటికీ వెంటాడుతూనే ఉంటుంది. మూసీ బ్యూటిఫికేషన్ పేరిట మీ లక్షన్నర కోట్ల లూటిఫికేషన్ ప్లాన్ కూడా బట్టబయలైంది. బీఆర్ఎస్ హయాంలోనే ఎస్టీపీల నిర్మాణం పూర్తయినా కూడా, ఈ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లు టార్గెట్ పెట్టడం మూసీలో మీ మూటల వేటకేనని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. కనికరం లేని ముఖ్యమంత్రి ఆదేశాలతో.. కాంగ్రెస్ సర్కారు కూల్చివేతలకు కేరాఫ్ గా మారితే.. ఉద్యమానికి కేంద్రబిందువుగా ఉన్న తెలంగాణ భవన్.. జనతా గ్యారేజీగా మారింది. కాంగ్రెస్ నిరంకుశ పాలనలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా.. కన్నీళ్లొచ్చినా బాధితులు తలుపుతట్టే ఏకైక గడపగా తెలంగాణ భవన్ నిలిచింది. కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ ఆటో డ్రైవర్ల నుంచి మొదలుకుని హైడ్రా, మూసీ బాధితుల వరకూ అందరినీ కడుపులో పెట్టుకుని కాపాడే రక్షణ కవచం.. తెలంగాణ భవన్ అనే విషయాన్ని మీరు కూడా గుర్తుపెట్టుకుంటే మంచిది. ఓవైపు కూల్చివేతలే కాదు.. బూటకపు ఎన్ కౌంటర్ల పేరిట కాల్చిచంపుతున్న కాంగ్రెస్ సంస్కృతిని మరోసారి తెలంగాణలో అమలుచేయడం దిగ్భ్రాంతికరం. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్టుగా సాగుతున్న మీ పాలనా తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోంది. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువుచేసింది. ఓవైపు అల్లుడి ఫార్మా కంపెనీ కోసం, మరోవైపు అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ కోసం సొంత నియోజకవర్గం కొడంగల్ లో సీఎం బలవంతంగా భూములు లాక్కునే కుట్రను దళిత, గిరిజన ఆడబిడ్డలు ఢిల్లీ వేదికగా ఎండగట్టినా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిరాలేదు. ఫార్మా విలేజీ ప్లాన్ బెడిసికొట్టిందనే కక్షతో ఇండస్ట్రియల్ కారిడార్ పేరిట మీ ప్రభుత్వం మరో కుతంత్రాన్ని తెరపైకి తెచ్చి పచ్చని భూముల్లో చిచ్చుపెట్టే పన్నాగాలను ప్రజలు మరోసారి తిప్పికొట్టడం ఖాయం. అతి తక్కువ కాలంలో అత్యధిక ప్రజాధనాన్ని లూటీచేసిన సర్కారుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఓ చీకటి చరిత్రను లిఖించింది. సీఎం బావమరిదికి కట్టబెట్టిన అమృత్ టెండర్ నుంచి మొదలుకుంటే.. 1100 కోట్ల పౌరసరఫరాల స్కామ్, మంత్రి పొంగులేటి కుమారిడికి అప్పజెప్పిన కొడంగల్ లిఫ్ట్ పనుల దాకా.. అడుగడుగునా వేల కోట్ల అవినీతే తాండవిచ్చింది. ఇక మూసీ బ్యూటిఫికేషన్ పేరిట ఏకంగా లక్షన్నర కోట్లకు ముఖ్యమంత్రి రేవంత్ వేసిన స్కెచ్ ను చూసి యావత్ సమాజం నివ్వెరపోయింది. గోదావరి జలాలను మూసీకి తరలించే అంచనాలను 1100 కోట్ల నుంచి 5500 కోట్లకు అమాంతం పెంచేయడం మీ దోపిడీకి పరాకాష్ట. ఈ స్కాములే తాచుపాములై మీ కాంగ్రెస్ ను వెంటాడటం ఖాయమని ఘంటాపథంగా చెబుతున్నాను. ఇక ఎప్పుడు చూసినా రాజ్యాంగ విలువలు వల్లెవేసే మీకు, ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ నిబంధనను ఉల్లంఘించి తన బావమరిదికి లబ్ది చేకూర్చిన సీఎంను తప్పించే దమ్ముందా అని తెలంగాణ సమాజం పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నా. ఓవైపు సీఎంతో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న మీకు రాజ్యాంగాన్ని తాకే నైతిక హక్కు కూడా లేదని స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. కాంగ్రెస్ కు అధికారమిస్తే తెలంగాణకు అంధకారమేనని చేతల ద్వారా నిరూపించిన మీ పార్టీని చరిత్రే కాదు.. భవిష్యత్తు కూడా క్షమించదు. ఉద్యమంలో కోట్లాది మందిలో స్ఫూర్తినింపిన తెలంగాణ తల్లి దివ్య, భవ్య స్వరూపాన్ని అవమానించి, ప్రజలపై కాంగ్రెస్ తల్లిని బలవంతంగా రుద్దే ప్రయత్నాన్ని రేవంత్ రెడ్డి చేస్తున్నాడు. ఒకప్పుడు బలిదేవత అని సోనియాగాంధీని తిట్టిపోసి, ఇప్పుడు చిల్లర పన్నాగాలకు తెరలేపాడు. తలరాతలు మారుస్తానని గద్దెనెక్కి తెలంగాణ తల్లిని, తెలంగాణ అస్థిత్వ ఆనవాళ్లను మార్చే కుటిల యత్నాలకు పాల్పడుతున్నాడు. ఈ నీచమైన, భావదారిద్ర్య చర్యలు భవిష్యత్తులో మీ పార్టీ మెడకే చుట్టుకోవడం ఖాయమని స్పష్టమైన హెచ్చరిక చేస్తున్నాను. గత పదేళ్లు మేము తెలంగాణ పునర్నిర్మాణంపై దృష్టిపెట్టాం తప్ప.. పనికి మాలిన ఆలోచనలు చేయలేదు. రాజీవ్ ఆరోగ్యశ్రీని, రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు, ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపాడు. అందులో భాగంగానే కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్ ని అధికార చిహ్నం నుంచి తొలగించాడు. తాజాగా తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ తల్లిని తెలంగాణ ప్రజలపై బలవంతంగా రుద్దే కుట్ర చేశాడు. . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం-అమరవీరుల స్తూపం మధ్య తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థలంలో తెలంగాణ సమాజం యావత్తు వ్యతిరేకించినా, మీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని బలవంతంగా ప్రతిష్టింపజేశాడు. ఆత్మగౌరవం, స్వయంపాలన నినాదాలతో సాధించుకున్న తెలంగాణలో ఈ విష సంస్కృతిని తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదు. సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం అని గుర్తుంచుకోండి. మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ అంటే గౌరవం ఉన్నప్పటికీ కేవలం రేవంత్ రెడ్డి చేసిన ఈ వికృత రాజకీయ క్రీడకు ప్రతి స్పందనగా అసలైన తెలంగాణ చరిత్రను, సంస్కృతిని, ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మాపైన, తెలంగాణ సమాజంపైన ఉన్నది. ప్రజల ఆశీస్సులతో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ మరియు ఇతర కాంగ్రెస్ నాయకుల పేర్లతో ఉన్న ప్రతి సంస్థ పేరును మార్చడంతో పాటు తెలంగాణ సచివాలయం ముందు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని, మీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మీ పార్టీ కార్యాలయమైన గాంధీ భవన్ కు సకల మర్యాదలతో సాగనంపుతామని నాలుగు కోట్ల ప్రజల సాక్షిగా స్పష్టంచేస్తున్నాను. మీ కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ ను మీ ముఖ్యమంత్రి ఇకనైనా మానుకుంటే మీకే మంచిది. చేతనైతే హామీలు అమలుచేయండి, లేదంటే తెలంగాణ ప్రజల ముందు లెంపలేసుకుని క్షమాపణలు కోరండి. అంతేకానీ, మేము పదేళ్లలో పెంచిన రాష్ట్ర సంపదను దోచుకుని, ఘనమైన తెలంగాణ చరిత్ర ఆనవాళ్లను చెరిపేస్తామంటే సహించేది లేదు. మళ్లీ తెలంగాణను దశాబ్దాల సంక్షోభంలోకి నెట్టివేసి చేతులు దులుపుకుంటామంటే మాత్రం చూస్తూ ఊరుకోవడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు.

# గ్రూప్- 2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

- ఈనెల 15, 16న జరగనున్న పరీక్షలు
- హాల్‌టికెట్ల జారీలో ప్రత్యేక చర్యలు
- జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్ల కేటాయింపు

హైదరాబాద్, ప్రజాభూమి



గ్రూప్- 2 పరీక్షలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు సిద్ధం చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగే ఈ పరీక్షల కోసం సెంటర్ల వద్ద పకడ్బందీ చర్యలను చేపట్టనుంది. మరోవైపు ఇప్పటికే హాల్ టికెట్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు టీజీపీఎస్సీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అభ్యర్థుల ఇబ్బందులను నివృత్తి చేసేందుకు జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు ఫోన్ నెంబర్లతో కూడిన జాబితాను వెబ్ సైట్ లో విడుదల చేసింది. ఈనెల 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 1368 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక హాల్?టికెట్లు డౌన్?లోడ్? సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040-23542185 లేదా 040-23542187 నంబర్లకు సంప్రదించవచ్చు. ఈ-మెయిల్ సందేహాలు పంపవచ్చని టీజీపీఎస్సీ పేర్కొంది. గ్రూప్-2 ఎగ్జామ్ లో భాగంగా%ొ%. మొత్తం 4 పేపర్లు ఉంటాయి. టీజీపీఎస్సీ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం... పేపర్-1 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 ఉంటుంది.ఇక డిసెంబరు 16వ తేదీన పేపర్?3, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు నిర్వహించనున్నారు.

# ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు

- సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం
- శరద్ పవార్‌తో అరవింద్ కేజ్రీవాల్ భేటీ

న్యూఢిల్లీ,ప్రజాభూమి:

ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి నేపథ్యంలో ఈవీఎం మెషిన్లపై ఇండియా కూటమి నేతల ఆరోపణలు మరింత తీవ్రమయ్యాయి. అవకతవకలు, అనుమానాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కూటమి నిర్ణయించింది. మహారాష్ట్ర రాజకీయ దిగ్గజం శరద్ పవార్, ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మధ్య



మంగళవారం జరిగిన భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మహారాష్ట్రలోని హడప్సర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఎన్సీపీ-శరద్ పవార్ నేత ప్రశాంత్ జగ్తాప్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ అఘాడికి అనూహ్య పరాభవం ఎదురైంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈసారి ముందస్తు ప్రణాళిక అవసరమని భావిస్తున్నట్టు కూటమి వర్గాలు చెబుతున్నాయి. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీ గెలిచింది. అయితే, ఈసారి ఏకపక్ష విజయం సాధ్యం కాకపోవచ్చనే విశ్లేషణలు ఉన్నాయి. ఆప్ నేతలపై అవినీతి ఆరోపణలు ఉండడంతో ఈసారి విపక్ష బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అయితే, ఈవీఎం యంత్రాలను సుప్రీంకోర్టు గట్టిగా సమర్థిస్తోంది. సమర్థవంతంగానే పనిచేస్తున్నాయని చెబుతోంది. తమరు ఓడిపోతేనే సందేహాలా?, గెలిచినప్పుడు ట్యాంపరింగ్ జరగలేదా? అని విపక్ష పార్టీలను ఇటీవలి విచారణ సందర్భంగా సుప్రీంకోర్ట్ న్యాయమూర్తులు మందలించారు. మరి ఇండియా కూటమి పిటిషన్లు దాఖలైతే సుప్రీంకోర్ట్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

# క్రీడల వల్ల చెడు వ్యసనాలు దూరం

## - శారీరక, మానసిక దృఢత్వంతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు
## - గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:

చెడు వ్యసనాలకు దూరంగా ఉండటానికి క్రీడలు ఎంతగానో తోడ్పడుతాయని గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి అన్నారు. రెండు రోజులుగా జరుగుతున్న సీఎం కప్పు క్రీడల్లో బుధవారం రోజున వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి మధురనగర్ కాగా రెండో బహుమతి గర్శకుర్తి గ్రామం నిలిచింది. కబడ్డీలో మొదటి బహుమతి కొండన్నపల్లి జట్టు నిల్వగా రెండో బహుమతి మధురానగర్ జట్టు కైవసం చేసుకుంది. ఖో ఖో లో మొదటి బహుమతి కొండన్నపల్లి జట్టు రాగ, రెండో బహుమతి మధురనగర్ కైవసం చేసుకుంది. ఎస్సై నరేందర్ రెడ్డి తో పాటుగా మండల విద్యాధికారి ప్రభాకర్ రావు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండటానికి క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని, శారీరకంగా





మానసికంగా ఎదుగుతారని, అదేవిధంగా క్రీడలతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. విద్యతోపాటు క్రీడలు కూడా భాగమేనని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్ మాస్టర్ రఘు పంచాయతీ సెక్రటరీ గంగాధర లక్ష్మణ్, పీడీ లు, పి టి లు బాబు శ్రీనివాస్, హరికిషన్, రవీందర్, రాజబాబు, కృష్ణవేణి, నాగార్జున, దిలీప్, జాతీయ క్రీడాకారుడు లోకిని నరేష్, పాల్గొన్నారు.



# మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయాలి




ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయాలని వేములవాడ కౌన్సిలర్, బీఆర్ఎస్ నేత నిమ్మశెట్టీ విజయ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ (ఐజేయూ)లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ రాజన్న భక్తులు పవిత్రంగా భావించే, మొక్కుల రూపంలో చెల్లించే కోడెలను మంత్రి కొండా సురేఖ అనుచరులు కళేబరాలకు తరలించారని మండిపడ్డారు. వెంటనే మంత్రిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

# శ్రీ చైతన్య ఫార్మసి కళాశాలలో ఉచిత కంటి పరీక్షలు



ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండల కేంద్రంలో గల శ్రీ చైతన్య ఫార్మసి కళాశాలలో గత రెండు రోజులుగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి బుధవారం రోజున తెలిపారు కరీంనగర్ లోని శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు అనంతరం మాట్లాడుతూ మానవునికి సరైన కంటి చూపు మనిషి ఆరోగ్యానికి దిక్సూచికగా గుర్తింపు ఇస్తుందని రమేష్ రెడ్డి అన్నారు ఈ కంటి పరీక్ష శిబిరంలో మొత్తం 450 మంది పరీక్ష చేయించుకున్నట్లు కళాశాల డైరెక్టర్ కే నరేందర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామ నర్సింహారెడ్డి, ఆసుపత్రి సిబ్బంది హర్షవర్ధన్ తో పాటు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు

# మూగజీవాలను రక్షించండి



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ రూరల్

రోడ్డు ప్రమాదంలో బలవుతున్న మూగజీవాలను రక్షించాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు. వేములవాడ రూరల్ మండలం రోడ్డు ప్రమాదంలో ఓ శునకం మృతి చెందింది. ఈ రోడ్డుపై రోజుకు ఒక శునకం చనిపోతుందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. శునకాలకే కాకుండా తమకు కూడా రోడ్డుపై రక్షణ లేదని, వెంటనే రోడ్డు వెడల్పు, డివైడర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు

## తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి భూమి ఆక్రమించిన ఇద్దరు వ్యక్తుల రిమాండ్:వేములవాడ పట్టణ సి.ఐ.

- చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ



వేములవాడకు చెందిన పుల్లూరు ఆంజనేయులు అనునతనికి తిప్పాపూర్ శివారులో రెండు ఎకరాల భూమిని గతంలో తిప్పాపూర్ కు సర్పంచ్ గా పనిచేసిన వ్యక్తి యొక్క భర్త దుర్గం పరశురాములు, శివపురం చంద్రశేఖర్, శివపురం వినయ్ మరియు మరికొంత మంది కలిసి తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి అతని భూమిని వేరే వారి పేరు మీద తప్పుడు రిజిస్ట్రేషన్ చేయగా పుల్లూరి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి ఈరోజు నిందితుల్లో ఇద్దరు అయినటువంటి గోలి శ్రీనివాస్, కదిరి మహిపాల్ లను రిమాండ్ కు తరలించడం జరిగిందని పట్టణ సి.ఐ వీరప్రసాద్ తెలిపారు.

# "రంగోత్సవ్" జాతీయ స్థాయి పోటీలలో సురభి హైస్కూల్

## - డ్రాయింగ్ కలరింగ్ పోటీలలో ప్రతిభ చాటిన సురభి హైస్కూల్ విద్యార్థులు....




ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:

జాతీయస్థాయి రంగోత్సవ్ డ్రాయింగ్ కలరింగ్ పోటీలలో గంగాధర మండలంలోని మధుర నగర్ చౌరస్తాలో గల సురభి కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు పాఠశాల కరస్పాండెంట్ వీరేశం తెలిపారు. బుధవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డ్రాయింగ్ కలరింగ్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ ను విద్యార్థులకు కరస్పాండెంట్ వీరేశం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయి కల



రింగ్ పోటీలలో దాదాపు 109 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 24 మంది విద్యార్థులు వివిధ కలరింగ్‌లలో ప్రతిభను చూపినందుకుగాను వారందరికీ ప్రశంస పత్రాలతో పాటు మెడల్స్ ను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వీర నర్సయ్య, కలరింగ్ నిర్వాహకులు కె రామానుజాచారి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# బూత్ స్థాయి సంస్థాగత ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోవాలి

## - జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

ప్రతీబూత్‌లో నిర్వహించిన పార్టీ సభ్యత్వం మేరకు బూత్ కమిటీ కి ఎన్నికలు నిర్వహించేందుకు ఆయా బూత్ పరిధిలోని సీనియర్ నాయకులు పార్టీ నిర్దేశించిన ప్రకారం ఏర్పాట్లు చేసుకోవాలని బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బూత్ సభ్యత్వాలు, క్రియాశీల సభ్యుల సమాచార సేకరణ, సంస్థాగత ఎన్నికల విషయంలో తిమ్మాపూర్ మండలంలోని శక్తి కేంద్రాల ఇంచార్జిలతో మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిధిగా హాజరైన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ బూత్‌లో జరిగిన సభ్యత్వం ప్రకారం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. క్రియాశీల సభ్యత్వాలకు సంబంధించిన ఫారాలను జిల్లా పార్టీకి



అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు,సంఘటన పర్వ్ మండల ఇంచార్జి నర్సింహారాజు,మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, మోర్చా జిల్లా నాయకులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, ఎర్రోజు లక్ష్మణ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి,అరుకాల సత్యనారాయణ,బుడిగే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సినీనటుడు మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలి



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

జర్నలిస్టులపై దాడిని ఖండిస్తూ వేములవాడ ప్రెస్ క్లబ్(%TUWJ%,ఐజేయు) ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ మహేష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.సినీనటుడు మోహన్ బాబు కుటుంబాల తగాదాల వల్ల మీడియా కవరేజ్ కు వెళ్ళిన పాత్రికేయులపై దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. మోహన్ బాబును అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి నూగురి మహేష్, సంయుక్త కార్యదర్శి దూలం సంపత్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు హింగే శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు మ్యాన శ్రీనివాస్,%ఒజ%9చంద్రశేఖర్ (బుజ్జన్న), పంపరి శంకర్, పారువెల్లి శ్రీనివాస్, కలీం పాష,సాయిబాబా,తూప్ కారీ శ్రీనివాస్,పరశురాములు,జిల్లా దాడుల నివారణ కమిటీ కన్వీనర్ కొక్కుల శ్రీనివాస్,బావండ్ల బాబు,ఏం ఏ మన్నాన్, జోర్రిగల రవీందర్, ప్రెస్ క్లబ్ సభ్యులు ఉన్నారు.

# ఏపీలో బర్త్, డెత్ సర్టిఫికేట్‌లకు కొత్త వెబ్‌పోర్టల్

## - జనవరి 1 నుంచి అందుబాటులోకి పోర్టల్

అమరావతి, ప్రజాభూమి

బర్త్ సర్టిఫికేట్, డెత్ సర్టిఫికేట్ పొందేందుకు కొత్త వెబ్ పోర్టల్‌ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానుంది. ఈ పోర్టల్ జనవరి 1 నుంచి అందుబాటులోకి రానుంది. బర్త్ సర్టిఫికేట్, డెత్ సర్టిఫికేట్ పొందడంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగానే సరికొత్త వెబ్ పోర్టల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తుంది. కొత్త సంవత్సరంలో కొత్త వెబ్‌పోర్టల్‌లో జనన, మరణాల ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చు. 2025 జనవరి 1 నుంచి కొత్త వెబ్‌పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఎన్. చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆర్‌టీజీఎస్ అధికారులకు ఈ మేరకు మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. బర్త్ సర్టిఫికేట్, డెత్ సర్టిఫికేట్ పొందడంలో ఉత్పన్నమవుతున్న ఇబ్బందులను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఈ కొత్త వెబ్‌పోర్టల్ ఉపయోగపడాలని సూచించారు. ఈ పోర్టల్‌ను పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ సమన్వయంతో కొనసాగాలన్నారు. వాట్సాప్ ఆధారంగా కుల ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఇతర సర్టిఫికేట్లు ఏవైనా ఇచ్చే విధంగా వ్యవస్థను తీసుకురావాలని సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే ప్రజలకు సేవలందాలని సీఎం చంద్రబాబు తెలిపారు. వీలైనంత త్వరగా మరో వెయ్యి గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆధార్ సేవలను మరింత ప్రజలకు చేరువ చేయాలని ఆదేశించారు. దీని కోసం వెయ్యి ఆధార్ కిట్ల కొనుగోలుకు సంబంధించి రూ.20 కోట్లు మంజూరు చేసేందుకు సీఎం చంద్రబాబు అనుమతి ఇచ్చారు. ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ (ఏఐ), డీప్‌టెక్ వంటి సాంకేతిక సేవలు వినియోగించుకోవాలని సూచించారు. తద్వారా ఆ వినతులను, ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. డ్రోన్ల ద్వారా రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలను అన్వేషించాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించాలని తెలిపారు. గంజాయి తోటలను గూగుల్ మ్యాప్‌ల ద్వారా, డ్రోన్ల సాయంతో గుర్తించి, వారిని ధ్వంసం చేయాలని అన్నారు. రానున్న రోజుల్లో రైతులు పండించే పంటల తెగుళ్లను గుర్తించేందుకు కూడా డ్రోన్లు వినియోగిస్తామని అన్నారు. ఇటీవలి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ ఎలా జరిగింది సక్రమంగా జరిగిందా లేదా అనేది మరోసారి అధికారులు సరి చూసుకోవాలని అధికారాలకు సీఎం చంద్రబాబు సూచించారు.

# జర్నలిస్టులపై దాడులు తగవు..

## - వేములవాడ టియుడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్..

ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

విధి నిర్వహణలో ఉన్న టీవీ ఛానల్, ఇతర మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు కుటుంబ సభ్యులు ఆయన అనుచరులు దాడి చేయడాన్ని జర్నలిస్టు సంఘం టీయూడబ్ల్యూజే హెచ్ 143 వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. బుధవారం వేములవాడ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ ఎమ్మార్వో జి.రజితకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, సయ్యద్ లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ లు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా మీడియా మిత్రులు కవరేజ్ కి వెళ్ళిన రిపోర్టర్ల పై సినీ నటుడు మోహన్ బాబు అతని బౌన్సర్లు,కుటుంబ సభ్యులు దాడి చేయడానిపై తీవ్రంగా మండిపడ్డారు.జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి జర్నలిస్టులను హక్కులను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రెస్‌క్లబ్ పక్షాన డిమాండ్ చేశారు. వారి సినిమాల ప్రమోషన్లకు వారి చేపట్టే కార్యక్రమాలకు మీడియా వినియోగించుకుంటారు,కుటుంబ వ్యవహారాలు రోడ్డుకు రావడం, కవరేజ్ కి వెళ్ళిన వారిని



దూషించి, దండించడం వారి చానల్లో మైకులను లాక్కోవడం సరైన పద్ధతి కాదని వారన్నారు. బేషరతుగా మీడియా ప్రతినిధులకు క్షమాపణ చెప్పాలని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసు ను నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ముఖ్య సలదారులు పాశం భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, ప్రధాన కార్యదర్శి జితేందర్, నేరెళ్ల కమలాకర్, దెబ్బేటి ప్రవీణ్, కృష్ణారెడ్డి, విష్ణు, ఆసిమ్ ఖాన్ ,మహేష్, శ్రీరామోజు వేణు, ఎంఏ.ఇమ్రాన్, పంపరి నాగరాజ్, పుట్ట దీపక్, సోహెల్, ప్రసాద్, శ్రీధర్ లు పాల్గొన్నారు.

పాత్రికేయులపై దాడులు చేసిన

## వారిపై చర్యలు తీసుకోవాలి

- జేఎస్ఎస్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వొడ్యాల వేణు



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ.మీడియా కవరేజ్ కు వెళ్ళిన పాత్రికేయులపై సినీనటుడు మోహన్ బాబు, వారి అనుచరులు దాడులు చేయడాన్ని జర్నలిస్టుల సంక్షేమ సంఘం యూనియన్ వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వొడ్యాల వేణు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వొడ్యాల వేణు మాట్లాడుతూ దాడులకు పాల్పడ్డ వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి, వారి హక్కులను కాపడాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## బెజ్జంకి మండలంలో ప్రారంభమైన సిఎం కప్ క్రీడల పోటీలు



(ప్రజాభూమి బెజ్జంకి)

బెజ్జంకి మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడల పోటీల కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులిక్రిష్ణ ప్రారంభించా రు.ఈ సందర్భంగా పులిక్రిష్ణ మాట్లాడుతూ క్రీడల పోటీల ద్వారా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యమని,యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు తోడ్పడుతుందని,ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్,ఎస్ఐ కృష్ణారెడ్డి,ఎంఇఓ మహతి లక్ష్మి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అక్కరవేని పోచయ్య,ఐలేని శ్రీనివాస్ రెడ్డి,రొడ్డ మల్లేశం,లింగాల శ్రీనివాస్,కర్రావుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనం పరిశీలన




(ప్రజాభూమి,బెజ్జంకి)

మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు తోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ప్రైమరీ హెల్త్ సెంటర్) నూతన దవాఖానను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.అనంతరం బెజ్జంకి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో వాటర్ ప్లాంట్ రెండు సంవత్సరాలుగా పనిచేయకపోవడం తో పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కు తెలపడంతో స్పందించి వాటర్ ప్లాంట్ మెకానిక్ ని పంపగా,పరిశీలించి వారం రోజుల్లో అందుబాటులోకి తెస్తామని మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ప్రిన్సిపల్ చెప్పిన వెంటనే స్పందించినందుకు ఎమ్మెల్యే కు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్రావుల సందీప్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ విద్యార్థులకు సరుకులు వితరణ



(ప్రజాభూమి,బెజ్జంకి)

మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో గల కృప భవన్ లోని అనాధ విద్యార్థులకు స్నేహం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000రూపాయల విలువగల నిత్యవసర సరుకులను అంద జేశారు.ఫౌండేషన్ నిర్వాహకులు మహమ్మద్ అజీమ్,పులి సందీప్,చెరుకూరి సాయి పాల్గొన్నారు.

# తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ

- రేవంత్ రెడ్డి ఉద్యమంలో పాల్గొనలేదు
- చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు
- తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు
- డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటనకు కారణం కేసీఆర్
- ఎవరో దయతోనో తెలంగాణ రాష్ట్రం రాలేదు
- తెలంగాణ ఉద్యమం, అమరులను అవమానపరుస్తున్నారు
- మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు




హైదరాబాద్, ప్రజాభూమి

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది అని మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు%ౌ%ఉద్యమంలో పాల్గొనలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సంగారెడ్డిలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన వచ్చిందంటే కారణం కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఎవరో దయతో వచ్చిందని సీఎం చెబుతుంటే ఇది తెలంగాణ ఉద్యమం, అమరులను అవమాన పరచడమే అని మండిపడ్డారు. తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టకపోతే తెలంగాణ అనే మాటే లేదు కదా. తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 16 ఏళ్ల టీడీపీ పాలనలో తెలంగాణ అనే పదం లేకుండా చేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉండి ఢిల్లీలో 32 రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణకు అనుకూలంగా లేఖలు తెప్పించారు. 2004 నుంచి 2009 వరకు మాతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన లేకపోతే జూన్ 2 లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించి.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు ఉద్యమాభివందనాలు తెలిపారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. కోటి రూపాయల కన్నా, కోట్లాది ప్రజల గుండెల్లో కొలువైన తెలంగాణ తల్లే మిన్న, బతుకమ్మను తీసేయడం అంటే తెలంగాణ బతుకును అవమానించడమే అని, ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరిస్తూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి హృదయపూర్వక ఉద్యమాభినందనలు తెలుపుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లిని మార్చటం అంటే తెలంగాణ ప్రతీకలను మార్చటమేనని, శిల్పుల గిరాకీ కోసం చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దురదృష్టవశాత్తు అదే శిల్పులు 'నాడు కేసీఆర్ ప్రభుత్వంతో ఖర్చుపెట్టించారు..ఈనాడు ఈ ప్రభుత్వంతో ఖర్చుపెట్టిస్తున్నారు' అని వాపోయారు. తెలంగాణ సాంస్కృతిక సోయిలేనివాళ్లే వెయ్యేండ్ల బతుకమ్మను లేకుండా చేశారని మంగళవారం ఆయన 'నమస్తే తెలంగాణ'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తేల్చిచెప్పారు. రాష్ట్రంలో మరోసారి ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. కలుషిత ఆహారం తిని విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజన్‌తో 30 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. అయినా విషాహారం సంఘటనలు మళ్లీ ఎందుకు జరుగుతున్నాయి సీఎం రేవంత్ రెడ్డి గారూ అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. మీ అసమర్థత బయటకు వస్తదనే కదా గురుకుల బాటలో మేము పాఠశాలలను తనిఖీ చేస్తే మా మీద కేసులు పెట్టి మీ మతిలేని మంత్రులను, ఎమ్మెల్యేలను మా పై ఉసిగొల్పింద్రు? మీకు చేతకాక పోతే గద్దె దిగండి కానీ, దయచేసి మా పేద పిల్లలను విషాహారంతో చంపకండి అని రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

# వరంగల్ అడవుల్లోకి పెద్దపులి

- అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు




వరంగల్, (ప్రజాభూమి

చుట్టూరా పచ్చదనం, ఎత్తైన గుట్టలు, ఎన్నో వృక్షజాతులు, మరెన్నో వన్యప్రాణులు మరోవైపు గోదావరి పరవళ్లు ప్రకృతి రమణీయతతో ఉమ్మడి వరంగల్ అభయారణ్యం అందరినీ ఆకట్టుకుంటుంది. ఏటూరునాగారం, పాకాల అరణ్యం ఒకప్పుడు పెద్ద పులులకు ఆవాసం. ఇప్పుడు మరోసారి దాని అలికిడి కనిపించింది. ఓరుగల్లు అటవీ ప్రాంతంలో ఆహారానికి సరిపడా వన్యప్రాణులు, తాగునీరు, సేద తీరేందుకు అనువైన అటవీ ప్రాంతం పెద్ద పులులను సాదరంగా ఆహ్వానించింది. మహారాష్ట్రల్లోని తాడోబా, ఛత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి టైగర్ రిజర్వుల్లో పులుల సంఖ్య ఎక్కువైంది. అక్కడ ఆహార కొరత ఉండడంతో గోదావరి, ప్రాణహిత తీర ప్రాంతాలు దాటి మనవైపు వస్తున్నాయని అటవీ అధికారులు తెలిపారు. ఇక్కడి అడవుల్లో శాకాహార జంతువులు అధికంగా ఉండడం, పచ్చదనం ఎక్కువ ఉండడంతో కలిసివస్తోంది. ఛత్తీస్‌గఢ్ కీకారణ్యం నుంచి పెద్దపులి వరంగల్‌లోకి ప్రవేశించింది. ములుగు జిల్లా వెంకటాపురం మండరం చెలిమల, డోలి అభయారణ్యం మీదుగా కొత్తుగుంపు, బోదాపురం అటవీ మార్గంలో గోదావరి తీర ప్రాంతంలోకి చేరుకున్నట్లు అటవీశాఖ అధికారులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. ఇక్కడి పాదముద్రల ఆనవాళ్ల ఆధారంగా ఆ మార్గమే రాకకు సులువైందని నిర్ధారించారు. బోదాపురం సమీప పెద్దలంక భూముల్లో సాగు చేస్తున్న పుచ్చపంటల గుండా దాదాపు ఐదుకు పైగా చిన్నపాటి పాయలు దాటి గోదావరి ప్రవాహం వైపు వెళ్లింది. ఆ నదిని సైతం దాటినట్లు ఆవలి ప్రాంతమైన మంగపేట మండలం చుంచుపల్లి, రాజుపేట ప్రాంతాల్లో పెద్దపులి పాదముద్రలను అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఈ ప్రాంతంలో సంచరిస్తుంది మగ పులిగా అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. పాదముద్రల ఆనవాళ్లు పరిశీలించిన వారు పులికి 6ఏళ్ల వయస్సు పైబడి ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. కొత్త ఆవాసం, ఆహారం, తోడు కోసం పులి ప్రతిరోజు 40 నుంచి 60కి.మీ ప్రయానిస్తుందని తెలిపారు. పెద్దపులి సంచరిస్తున్నందున తీర ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎఫ్ఆర్‌వో చంద్రమౌళి తెలిపారు. వెంకటాపురం అటవీ క్షేత్రం పరిధిలోని యంత్రాంగంతో నాలుగు బృందాలను ఏర్పాటు చేసి ఏ మార్గంలో వెళ్లిందో గుర్తించే ప్రక్రియను చేపట్టినట్లు వివరించారు. పులికి ఎలాంటి హాని తలపెట్టకుండా వేటగాళ్లపై నిఘా ఉంచుతామన్న ఆయన కెమెరా ట్రాప్స్ ఏర్పాటుకు ప్రణాళిక చేస్తున్నామని తెలిపారు.

# 16 నుంచి ధనుర్మాసం



- స్వామివారికి ప్రత్యేక సుప్రభాతం

తిరుపతి, (ప్రజాభూమి,

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో ధనుర్మాసం కీలకమైంది. ఈ నెల 16 నుంచి ధర్మాసం ప్రారంభం కానున్నది. ఆ రోజు ఉదయం 6.57 గంటలకు ధనుర్మాస ఘడియలు మొదలవనున్నాయి. జనవరి 14 వరకు ధనుర్మాస ఘడియలు ముగుస్తాయి. ఈ క్రమంలో 17వ తేదీ నుంచి స్వామి వారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష కైంకర్యాలు నిర్వహించనున్నారు. బిల్వ పత్రాలతో సహస్ర నామార్చన చేస్తారు. శ్రీవిల్లి పుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామివారికి అలంకరిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష నైవేద్యాలుగా దోశ, బెల్లం దోశ, సుండలు, సీరా, పొంగల్ తదితర ప్రసాదాలను నివేదిస్తారు. పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంట ముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నది. 12 మంది ఆళ్వార్లలో శ్రీ ఆండాళ్(గోదాదేవి) ఒకరు. ఆమెను నాచియార్ అని కూడా పిలుస్తారు. వేంకటేశ్వరస్వామివారిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావై ఒక భాగం. తమిళ సాహిత్యంలో దీనికి విశేష ప్రాచుర్యం ఉంది. శ్రీవారి ఆలయంలో నెల రోజులపాటు జరిగే తిరుప్పావై పారాయణంలో రోజుకు ఒకటి వంతున అర్చకులు నివేదిస్తారు. ఈ సందర్భంలో సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామివారికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

## సిటీ నడిబొడ్డున పెట్రోల్ ట్యాంకర్లో మంటలు

న్యూఢిల్లీ, (ప్రజాభూమి

హైదరాబాద్ నాంపల్లి ఏక్‌మీనార్ కూడలిలో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద అగ్నిప్రమాదం సంభవించింది. హెచ్‌పీ బంక్‌లో హిందుస్థాన్ పెట్రోలియం ట్యాంకర్ పెట్రోల్ నింపడానికి బంకు వద్దకు వచ్చింది. పెట్రోల్ బంక్ లోపలికి వెళ్లాక, అందులోని పెట్రోల్‌ను అన్‌లోడ్ చేయాలి అందుకు ట్యాంక్‌పై ఉన్న లిడ్ తెరుచుకునే క్రమంలో మంటలు చెలరేగాయి. సమయానికి అక్కడ ఉన్నవారు, ట్యాంక్ డ్రైవర్, స్థానికులు పరుగులు తీయడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే అటుగా వెళ్తున్న గోశామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి చాకచక్యంగా వ్యవహరించి పెట్రోల్ బంక్‌లోకి వెళ్లకుండా ట్యాంకర్‌ను నిలువరించి బయటకు తీసుకువచ్చారు. "నేను గోషామహల్ వెళ్తున్న క్రమంలో పెట్రోల్ ట్యాంకర్ నుంచి మంటలు చెలరేగటం చూశాను. ఆ మంటలు బంక్‌కు వ్యాప్తి చెందితే చాలా ప్రమాదం జరుగుతుంది. అలా కాకుండా ట్యాంకర్‌ను బయటకు రప్పించాను. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాను.

వారు వచ్చి మంటలు అదుపు చేశారని అన్నారు. పెట్రోల్ బంక్‌లో ఉన్నవారిని బయటకు పంపించిన తరువాత అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనాస్థలికి అగ్నిమాపక సిబ్బంది, వాటర్ ఫోర్స్, మల్టీ పర్పస్ ఫోర్స్ వచ్చాయి. నాలుగు అగ్నిమాపక శకటాలతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పెట్రోల్ బంక్‌కు మంటలు వ్యాపించి ఉంటే పెద్ద ప్రమాదం జరిగేదని హైదరాబాద్ జిల్లా అగ్నిమాపక అధికారి వెంకన్న తెలిపారు. ఈ రోజు మధ్యాహ్నం ఏక్‌మినార్ దగ్గర పెట్రోల్ బంకులో అగ్నిప్రమాదం జరిగింది. అది పెట్రోల్ ట్యాంకర్ అందులో 15కేఎల్ పెట్రోల్, 5కేఎల్ డీజిల్ ఉంది. ఈ రెండింటిని అన్‌లోడ్ చేసుకోడానికి ట్యాంకర్ వచ్చింది. వాటి చాంబర్స్ తెరవాలి అంటే వాళ్లకి ఓటీపీ వస్తుంది. అది వచ్చాక లిడ్ ఓపెన్ అయింది ఈ క్రమంలో మంటలు వచ్చాయి. వారి దగ్గర ఉన్న ఫైర్ కంట్రోల్ టూల్స్ వాడినా ప్రయోజనం లేకుండా పోయింది. మాకు సమాచారం ఇవ్వగానే ఇక్కడికి వచ్చాం. గౌలిగూడ వాటర్ ఫోర్స్, సెక్రెటరీయేట్ మల్టీ పర్పస్ ఫోర్స్ అందరూ వచ్చి మంటలను అదుపు చేశామని హైదరాబాద్ జిల్లా అగ్నిమాపక అధికారి వెంకన్న అన్నారు.

ప్రజాభూమి

# మోహన్ బాబు మీడియాపై దాడి..

- మోహన్‌బాబు, విష్ణు, మంచు మనోజ్‌కు పోలీసుల నోటీసులు
- దాడిని నిరసిస్తూ జర్నలిస్టుల ఆందోళన
- మోహన్ బాబు బేషరుతుగా క్షమాపణ చెప్పాలి
- డిమాండ్ చేసిన టీవీ9 రజినీకాంత్
- మంచు విష్ణు ప్రధాన అనుచరుడు అరెస్ట్

హైదరాబాద్, ప్రజాభూమి




మంచు మోహన్ బాబు ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఇప్పటికే ఆయన ఇంటి వద్ద భారీగా పోలీసులను మోహరించారు. మరోవైపు మోహన్ బాబు, మనోజ్, విష్ణు లైసెన్స్ తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈరోజు ఉదయం 10.30గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే మంచు ఫ్యామిలీలోని గొడవను కవరేజ్ చేయడానికి వెళ్లిన మీడియాపై మోహన్ బాబు దాడి చేయడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో టీవీ9 ప్రతినిధి రంజిత్ తీవ్రంగా గాయపడ్డారు. అతడి కంటికి, చెవికి మధ్య మూడు చోట్ల జైగోమాటిక్ ఎముక విరిగినట్లు వైద్యులు తెలిపారు. టీవీ9 మీడియా ప్రతినిధి రంజిత్ పై దాడి చేసిన అనంతరం అక్కడి నుంచి మోహన్ బాబు, విష్ణు వెళ్లిపోయారు. ప్రస్తుతం మంచు మనోజ్ జల్ పల్లిలోని మోహన్ బాబు ఇంటిలోనే ఉన్నారు. మోహన్ బాబు ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే మోహన్ బాబు, మంచు విష్ణు, మంచు మనోజ్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారు.మీడియాపై మోహన్ బాబు దాడి చేసిన ఘటనపై పోలీస్ శాఖ సీరియస్ అయ్యింది. ఈ క్రమంలోనే మోహన్‌బాబు బౌన్సర్లను బైండోవర్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అలాగే మోహన్‌బాబు, విష్ణు గన్‌లను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫిల్మ్ నగర్ పోలీసులు మంచు మోహన్ బాబు, విష్ణు నుంచి తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బుధవారం ఉదయం 10:30 గంటలకు విచారణకు హాజరుకావాలని రాచకొండ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే మోహన్ బాబు నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. జర్నలిస్టుపై దాడికి దిగడంతో మోహన్ బాబుకు వ్యతిరేకంగా పలువురు జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. మీడియాపై దాడికి నిరసనగా ఆయన ఇంటి వద్ద బైఠాయించి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు మోహన్ బాబు ఆసుపత్రిలో చేరారు. గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రిలో ప్రస్తుతం ఆయనకు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. ఆయన వెంట పెద్ద కుమారుడు విష్ణు ఉన్నారు. టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌పై సినీ నటుడు మోహన్‌బాబు దాడిని ఖండిస్తూ హైదరాబాద్ ఫిల్మ్ చాంబర్ దగ్గర జర్నలిస్ట్ సంఘాలు ఆందోళనకు దిగాయి. సీనియర్ జర్నలిస్ట్‌లు, జర్నలిస్ట్ సంఘాల నాయకులంతా ఫిల్మ్ చాంబర్ దగ్గర బైఠాయించి నిరసన తెలిపారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్ ముందు నిరసన తెలిపారు జర్నలిస్టులు. టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌పై దాడిని ఖండిస్తూ ఆందోళన నిర్వహించారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు టీవీ9 ఉద్యోగులు. ఈ నిరసనలో పాల్గొన్న టీవీ9 మేనేజింగ్ ఎడిటర్ రజినీకాంత్.. మోహన్ బాబు ప్రవర్తనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 70 ఏళ్లు పైబడిన వ్యక్తి.. ఇంత జీవితం చూసిన వ్యక్తి నుంచి ఈ ప్రవర్తన ఊహించలేదన్నారు. గతంలో కూడా మంచు ఫ్యామిలీ ఇలా ప్రవర్తించిన దాఖలాలు ఉన్నాయని.. అప్పటిలానే ఇప్పుడు కూడా పశ్చాత్తాపం కనిపించడం లేదన్నారు రజినీకాంత్. మీడియా కెమెరాలు, మైకులు.. ప్రజలు గొంతకను చూపించే, వినిపించే సాధనాలు అని.. వాటినే వినియోగించి జర్నలిస్టులపై దాడి చేయడం దారుణమన్నారు. గాయపడిన టీవీ9 కుటుంబ సభ్యుడు రంజిత్‌కు సర్జరీ జరుగుతుందని.. అతనికి నెల రోజులు పాటు తిండి తినే ఆస్కారం కూడా లేదన్నారు. పైప్ వేసి ఆహారం అందించాల్సి ఉంటుందన్నారు. రంజిత్‌కు టీవీ9 కుటుంబం మొత్తం అండగా ఉంటుందన్నారు. దాడి సమయంలో మోహన్ బాబు ప్రవర్తనను చూస్తే.. కక్ష పెట్టుకుని కసితీరా కొట్టినట్లుందన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సీరియస్ యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలన్నారు టీవీ9 మేనేజర్ ఎడిటర్ రజినీకాంత్. ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులకు రక్షణ కల్పించేలా చట్టం తీసుకురావాలని కోరారు. కాగా మోహన్ బాబు హెల్త్ అప్డేట్ విడుదల చేసిన తర్వాత మంచు విష్ణు తాజాగా ప్రెస్ మీట్ పెట్టారు. ఈ క్రమంలోనే మీడియాపై దాడి ఘటనను ఇంకా సెన్సేషన్ చెయ్యొద్దని క్షణికావేశంలో మాత్రమే ఆ ఘటన జరిగిందని అన్నారు. మీడియాతో విష్ణు మాట్లాడుతూ.. "మాది ఉమ్మడి కుటుంబం. మేము కలిసిమెలసి ఉంటామని అనుకున్నాను.. కానీ దురదృష్టవశాత్తూ ఇలా జరిగింది. మేము మళ్లీ తిరిగి కలుస్తామని ఆశిస్తున్నాను. మా నాన్న చేసిన తప్పు మమ్మల్ని అతిగా విపరీతంగా ప్రేమించడం. ప్రతీ కుటుంబంలోనూ ఇలాంటి గొడవలు ఉంటాయి. కాబట్టి, ఈ విషయాన్ని సెన్సేషన్ చేయ్యొద్దు. ప్రజలలో మాకు గుర్తింపు ఉంది. ప్రజల్లోకి తీసుకెళ్లడం కరెక్టే కానీ కొంతమంది హద్దులు మీరి వ్యవహరిస్తున్నారు. మీడియాపై దాడి అనేది కేవలం క్షణికావేశంలో జరిగింది. మా నాన్న ఉద్దేశపూర్వకంగా దాడి చేయలేదు. ఈ జరిగిన ఘర్షణలో నాన్నకు గాయాలయ్యాయి. కన్నప్ప సినిమా కోసం పోస్ట్ ప్రొడక్షన్ కోసం లాస్ ఏంజెల్స్ లో ఉన్నప్పుడు ఇంట్లో జరుగుతున్నాయని నాకు ఫోన్ వచ్చింది. అన్నీ అక్కడే వదిలేసి వచ్చేశాను. నిన్న ఉదయాన్నే వచ్చాను. ఏం జరుగుతుందో అర్థంకాలేదు. వినయ్ నాకు ఒక అన్న లాంటి వాడు. పోలీసులు మాకు నోటీసులు ముందు ఇవ్వక ముందు ప్రెస్ కు రిలీజ్ చేస్తున్నారు. కమిషనర్ ముందు హాజరవుతాను. నిన్న జరిగిన గొడవలో ఓ రిపోర్టర్ కు గాయాలయ్యాయి. అది దురదృష్టకరం. ఆయన ముందు నమస్కారం పెడుతూ ముందుకు వచ్చారు. కానీ ఆ హీట్ మూమెంట్ లో అలా జరిగింది. ఉద్దేశపూర్వకంగా మేము చేయలేదు " అని అంటూ తన తండ్రి తప్పేం లేదన్నట్లుగా మాట్లాడారు. మంచు విష్ణు మాటలపై జర్నలిస్టు సంఘాలు మండిపడుతున్నాయి. నిన్న మీడియా ప్రతినిధులపై జరిగిన దాడిపై మీడియాకు క్షమాపణ చెప్పకుండానే వెళ్లిపోయారు. దీంతో విష్ణు తీరుపై జర్నలిస్టు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మోహన్‌బాబు ఉన్మాదంతోనే దాడి చేశారని.. మైక్ తీసుకుని కసితీరా దాడి చేయడం చిన్న ఘటనా..? కవరేజ్‌కి వెళ్లిన మీడియాపై దాడి చేసి సమర్థించుకుంటారా..? అంటూ జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. మంచు మోహన్‌బాబు, విష్ణు తీరుపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. మీడియా ప్రతినిధులపై దాడిని సెన్సేషన్ చెయ్యొద్దని విష్ణు ఉచిత సలహా ఇవ్వడంపై సీరియస్ అవుతున్నారు జర్నలిస్టులు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణం స్పందించి యాక్షన్ తీసుకోవాలని జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నారు. హీరో మంచు మనోజ్‌పై దాడి కేసులో విష్ణు ప్రధాన అనుచరుడు కిరణ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. 3 రోజుల క్రితం తనపై దాడి చేశారని నటుడు మనోజ్ పహడీషరీఫ్ పోలీసులకు కంప్లైంట్? చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన పోలీసులు బుధవారం ఈ అరెస్ట్ చేశారు. జల్‌పల్లిలో తనపై దాడి చేయడమే కాకుండా సీసీటీవీ ఫుటేజ్‌ను మాయం చేశారన్న మనోజ్ కంప్లైంట్? మేరకు మోహన్‌బాబు మేనేజర్ కిరణ్, విజయ్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లుగా సమాచారం. ఇదే కేసులో నలుగురు మోహన్ బాబు సెక్యూరిటీ సిబ్బంది కూడా ఉన్నట్లు సమాచారం.

## మంచిర్యాల జిల్లాలో విషాదం

- అప్పుల బాధతో పురుగుల మందు తాగిన కుటుంబం
- ముగ్గురు మృతి... మరొకరి పరిస్థితి విషమం



మంచిర్యాల, ప్రజాభూమి

అప్పుల బాధతో ఓ కుటుంబం పురుగుల మందు తాగటంతో ముగ్గురు మృతి చెందగా.. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన మంగళవారం జరగ్గా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కాసిపేటలో మంగళవారం చోటు చేసుకున్నది. మొండయ్య (55) అనే రైతు అప్పుల బాధతో భార్య శ్రీదేవి (50), కూతురు చైతన్య (22), కొడుకుతో కలిసి పురుగుల మందు తాగారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత వారిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మొండయ్య, భార్య శ్రీదేవి, కూతురు చైతన్య ప్రాణాలు కోల్పోయారు. కొడుకు చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం అలుముకున్నది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అప్పుల బాధ భరించలేక ఉసురు తీసుకోవడంతో పలువురు కన్నీటి పర్యంతయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వరకట్న వేధింపుల కేసుల్లో జాగ్రత్తలు పాటించాలి

- కోర్టులను సూచించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, ప్రజాభూమి

వరకట్న వేధింపుల కేసుల్లో కోర్టులు అప్రమత్తంగా ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా చూడాలని చెప్పింది. భర్త తరఫు వారిని ఇరికించే ధోరణులు కనిపిస్తున్న నేపథ్యంలో చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా.. అమాయక కుటుంబ సభ్యులు అనవసర ఇబ్బందులు పడకుండా జాగ్రత్తపడాలని చెప్పింది. ఫ్యామిలీ వివాదాల కారణంగా తలెత్తే క్రిమినల్ కేసుల్లో నిర్దిష్ట ఆరోపణలు లేకుండా కుటుంబ సభ్యుల పేర్లను ప్రస్తావించడాన్ని ప్రారంభంలోనే అడ్డుకోవాలని జస్టిస్ బీవీ నాగరత్న, ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. భార్యాభర్తల మధ్య విభేదాల కారణంగా గృహ సంబంధిత వివాదాలు తలెత్తిన సమయంలో భర్త కుటుంబ సభ్యులందరినీ ఇరికించే ప్రయత్నం తరచుగా జరుగుతుందనేది అందరికీ తెలిసిన విషయమేనని.. న్యాయపరంగా ఇది రుజువైందని ధర్మాసనం పేర్కొంది. ఇలాంటి పరిస్థితిలో చట్టాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా అమాయకులు ఎవరూ చిక్కుకోండా కోర్టులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పింది. భర్తతో పాటు ఆయన అతడి తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులపై భార్య దాఖలు చేసిన ఓ వరకట్న వేధింపుల కేసును కొట్టివేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. అయితే, ఆ ఆదేశాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

## కాజీపేట స్టేషన్‌ను అభివృద్ధి చేస్తాం

- మంత్రి అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ, ప్రజాభూమి

కాజీపేట రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద అభివృద్ధి చేస్తున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. లోక్‌సభలో బుధవారం ఓ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆయన ఈ విషయాన్ని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నామన్నారు. దాంట్లో కాజీపేట రైల్వే స్టేషన్ కూడా ఉన్నట్లు చెప్పారు. తెలంగాణకు రైల్వే నిధుల కేటాయింపు పెంచినట్లు మంత్రి చెప్పారు. ఆ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో 5336 కోట్లు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. యూపీఏ పాలన సమయంలో ఉమ్మడి రాష్ట్రానికి కూడా ఆ స్థాయిలో నిధులు రాలేదన్నారు. గతంలో తెలంగాణ, ఆంధ్రకు కలిపి కేవలం 866 కోట్లు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. కేవలం నిధుల కోసమే విభజన సృష్టించడం సరికాదు అని మంత్రి తెలిపారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను డివిజన్‌గా డెవలప్ చేస్తున్నారా అని వరంగల్ ఎంపీ కడియం కావ్య ప్రశ్న వేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే రీడెవలప్మెంట్ ప్రాజెక్టును మోదీ సర్కారు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. దేశవ్యాప్తంగా 1300 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, చెన్నైలోని ఎగ్మోర్ రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ స్కీమ్ కింద డెవలప్ చేస్తున్నట్లు చెప్పారు.

## ఆన్‌లైన్‌లో భద్రాచలం రామాలయ ఉత్తరద్వార దర్శన టిక్కెట్లు

భద్రాచలం,ప్రజాభూమి

భద్రాచలం రామాలయంలో నిర్వహించే ఉత్తర ద్వార దర్శనం ఆన్‌లైన్ టిక్కెట్లు నేటి నుంచి అందుబాటులోకి రానున్నాయి. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో డిసెంబర్ 31 నుంచి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఈవో రమాదేవి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 10న ఉదయం 5 నుంచి 6 గంటల వరకు ఉత్తర ద్వారదర్శం పూజ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ పూజల్లో పాల్గొనేందుకు 4 వేల మందికి అవకాశం కల్పిస్తారు. ఉత్తర ద్వార దర్శనం సెక్టార్ టికెట్లను భక్తులు కొనుగోలు చేయాల్సి ఉంటుందని వివరించారు. ఉత్తర ద్వార దర్శనం పూజల కోసం రూ.2 వేలు, రూ.1,000, రూ.500, రూ. 250 టికెట్లు విక్రయిస్తారు. 11వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో వీటిని అందుబాటులో ఉంచుతారు. ఈ టిక్కెట్లను భద్రాచలం రామాలయం వెబ్‌సైట్‌లో ఈ టిక్కెట్లను పొందవచ్చని ఈవోతెలిపారు. ఆన్‌లైన్‌లో టికెట్లు కొనుగోలు చేసిన వారికి వైకుంఠ ఏకాదశి రోజున జరిగే పూజలను సెక్టార్లో కూర్చుని ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రత్యక్షంగా పూజల్లో పాల్గొనలేని భక్తుల సౌకర్యార్థం పరోక్ష సేవలను కూడా అందుబాటులో ఉంచినట్లు వివరించారు. పరోక్ష పూజల టిక్కెట్లను ఆన్లైన్లో పాటు, దేవాలయం వద్ద ఆఫ్‌లైన్‌లో కూడా తీసుకోవచ్చు. వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ టిక్కెట్లను కొనుగోలు చేసిన వారు ఒరిజినల్ టికెట్లను ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10న ఉదయం 5 గంటల వరకు భద్రాచలం రామాలయ కార్యాలయంలో ప్రింట్ రూపంలో పొందాల్సి ఉంటుంది.

## అవకాశం ఇస్తే ఇలా చేస్తారా..?

- వైసీపీ పాలనను ఎండగట్టిన బీజేపీ నేత విష్ణుకుమార్

విజయవాడ,ప్రజాభూమి



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ ఆర్థిక స్కాంపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. 2019-24 మధ్య ఏపీని అన్ని విధాలా నాశనం చేశారని మండిపడ్డారు. వైఎస్ బిడ్డగా అవకాశం ఇస్తే అడ్డగోలుగా దోచేశారని ఆరోపించారు. ఈసారి రెండు స్థానాలు కూడా జగన్‌కు వచ్చే అవకాశం లేదన్నారు. జగన్ చేసిన అన్ని స్కాంల పైన ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను పెట్టాలని సీఎంను కోరుతున్నామన్నారు.వైసీపీ నాయకులు చాలా మంది దుర్మార్గంగా వ్యవహరించారన్నారు. కాకినాడ పోర్ట్‌ను కేవీ రావును బెదిరించి లాక్కున్నారన్నారు. వాటిపై విచారణ చేసి కేవీ రావుకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. జగన్ - అదానీ మధ్య జరిగిన ఒప్పందంలో రూ.1750 కోట్లు అవినీతి జరిగిందన్నారు. జగన్ డబ్బులు తీసుకున్నట్లు దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయన్నారు. ఈ స్కాంపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దోపిడీలు చేసి ఎవరికి వారు ఆర్థికంగా దోచుకుంటే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సొమ్ములను కొట్టేసిన వారిని శిక్షించాలన్నారు. జగన్ ధన దాహానికి ఇప్పుడు ప్రజలపై విద్యుత్ భారం పడిందన్నారు. రూ.650 కోట్లకు గంగవరం ప్రాజెక్టును ఎలా అప్పగించారని ప్రశ్నించారు. "అదానీ ఏమైనా నీ తల మీద తుపాకీ పెట్టి ఇవ్వమన్నారా" అని జగన్‌ను ప్రశ్నించారు. జగన్ హయాంలో అత్యంత దారుణంగా, నిస్సిగ్గుగా దోపిడీ చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఒక్కో విషయం తెలుస్తుంటే మతిపోతోందన్నారుర. విశాఖలో అడ్డగోలుగా భూములను భయపెట్టి దోచుకున్నారని విమర్శించారు. ప్రైవేటు ఆస్తులను కూడా బలవంతంగా లాక్కున్నారన్నారు. జగన్ తన ఇంటిని మొత్తం పూర్తిగా మూసి వేశారని.. ఒకసారి వాస్తును కూడా పరిశీలించాలని హితవు పలికారు. "వచ్చే ఎన్నికలలో ఎలాగూ వైసీపీ ఓటమి ఖాయమని.. కనీసం మీరైనా అసెంబ్లీకి వచ్చేలా పని చేసుకోండి" అంటూ బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.

## ఏపీ నూతన పర్యాటక పాలసీ 2024-29 రిలీజ్

అమరావతి, ,ప్రజాభూమి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన పర్యాటక పాలసీ 2024 - 29 జీవో (ఎం.ఎస్. నంబర్ 17) ను బుధవారం ప్రభుత్వం విడుదల చేసింది. 2025, మార్చి 31తో పాత టూరిజం పాలసీ ముగియనుడటంతో నూతన పర్యాటక పాలసీని సర్కార్ రూపొందించింది. స్వర్ణాంధ్ర టూరిజం పాలసీ - 2029లో పలు ముఖ్యాంశాలను పొందుపర్చారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పనతో రాష్ట్ర పర్యాటకానికి ఊతం లభించనుంది. రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి, ఆర్థిక పురోభివృద్ధికి ప్రోత్సాహం, ఉద్యోగాల కల్పన, సాంస్కృతిక మార్పిడి సులభతరం చేసేలా పాలసీ రూపకల్పన చేశారు. రాష్ట్ర గ్రాస్ వ్యాల్యూ యాడెడ్ (జీవీఏ)లో పర్యాటక రంగం వాటా 4.6 శాతం నుంచి 8 శాతానికి పెంచడంతో.. 20 శాతం పైబడి జీవీఏను కంట్రిబ్యూట్ చేయాలన్నది సర్కార్ యోచన. పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలను 12 శాతం నుంచి 15 శాతానికి పెంపొందించాలని నిర్ణయించారు. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడం, విదేశీ పర్యాటకుల రాకలో టాప్ 10 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని చేర్చేలా పర్యాటక పాలసీని రూపొందించారు. పర్యాటకుడు పెట్టే ఖర్చును (సగటు వ్యయం) రూ.1700 నుంచి రూ.25000 కు పెంచారు. ఏదైనా పర్యాటక ప్రాంతంలో పర్యాటకులు 1 నుంచి 5 రోజులు ఉండేలా మౌలిక వసతులను కల్పించేలా ఏర్పాట్లు చేయనున్నారు. రాష్ట్రంలో పర్యాటకులకు వసతి సామర్థ్యం పెంచే ప్రక్రియలో భాగంగా హోటళ్లలో గదుల సంఖ్యను 3,500 నుంచి 10,000కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ విధానంలో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం, స్థానిక పర్యాటకాన్ని, జనసమూహాలను బలోపేతం చేసేందుకు కృషి చేయనున్నారు. దీర్ఘకాలిక పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు. సుస్థిరమైన పర్యాటకాభివృద్ధికి బాటలు వేస్తూ.. పర్యాటక రంగంలో ఉండే వారికి శిక్షణ ఇచ్చి.. వారిలో నైపుణ్యాలు పెంపొందేలా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోనున్నారు. పర్యాటక ప్రాంతాల్లో అంతర్జాతీయ మౌలిక వసతుల కల్పన.. ప్రపంచ స్థాయి అనుభవాలను పర్యాటకులకు అందించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్ది అగ్రస్థానంలో నిలబెట్టాలే చర్యలు తీసుకోనున్నారు. స్థిరమైన పర్యాటకాభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు. బాధ్యతాయుతమైన పర్యాటకానికి శ్రీకారం చుట్టారు. రివర్ క్రూయిజ్‌లు, ఆధ్యాత్మిక పర్యాటకం, ఎకో, వెల్‌నెస్, హెరిటేజ్, అడ్వెంచర్, బీచ్ టూరిజంలను అభివృద్ధి చేయనున్నారు. విశాఖపట్టణం, తిరుపతి, అరకు వ్యాలీ, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, గండికోట ప్రాంతాల్లో యాంకర్ హబ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 25కు పైగా థీమాటిక్ సర్క్యూట్‌లు.. అం దులో 2 బుద్దిస్ట్ సర్క్యూట్‌లు, 10 టెంపుల్ సర్క్యూట్‌లు, 5 బీచ్ సర్క్యూట్‌లు, 4 రివర్ క్రూయిజ్ సర్క్యూట్‌లు, 3 ఎకో టూరిజం సర్క్యూట్‌లు, 2 సీ క్రూయిజ్ సర్క్యూట్‌లు, సీప్లేన్ సర్క్యూట్‌లు ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో 40 బౌద్ధ స్మారక చిహ్నాలు, చారిత్రక మహాయాన బౌద్ధ మతం యొక్క జన్మస్థలంగా ప్రాముఖ్యత, గొప్ప బౌద్ధ వారసత్వంను, చారిత్రక, పురావస్తు అభివృద్ధి చేసేందుకు చర్యలు.. అందులో భాగంగా విశాఖపట్టణం, శాలిహుండం, తొట్ల కొండ, బొజ్జన కొండ, అమరావతి స్థూపం, ఉండవల్లి గుహలు, నాగార్జున కొండ ప్రధానమైనవి. ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్‌లో భాగంగా స్థానికంగా ఉన్న జ్యోతిర్లింగాలు, శక్తిపీఠాలు, శైవక్షేత్రాలు తదితర ఆలయాలు కలిసేలా సర్క్యూట్‌లు.. సింహాచలం, శ్రీశైలం, అహోబిలం, అన్నవరం, తిరుపతి, కాణిపాకం, లేపాక్షి, విజయవాడ, ద్వారకాతిరుమల, శక్తి పీఠాల అభివృద్ధి చేయనున్నారు.

## ఏపీలో పది పరీక్షల షెడ్యూల్ విడుదల

- మార్చి 17నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు



అమరావతి, ప్రజాభూమి

ఏపీలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి షెడ్యూల్ ను ప్రభుత్వం విడుదల చేసింది. మార్చి 2025, పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ ను విడుదల చేసినట్లు మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. విద్యార్థులు పబ్లిక్ పరీక్షల షెడ్యూల్ విడుదలైనందున, బాగా చదివి ఉన్నత మార్కులు సాధించాలని లోకేష్ ఆకాంక్షించారు. మార్చి 17వ తేదీ నుండి ప్రారంభమయ్యే పరీక్షలు, మార్చి 31వ తేదీతో ముగియనున్నాయి. మార్చి 17న తెలుగు, 19న హిందీ, 21న ఇంగ్లీష్, 24 లెక్కలు, 26 ఫిజికల్ సైన్స్, 28 బయోలాజికల్ సైన్స్, 31 సోషియల్ సబ్జెక్టుల పరీక్షలను ఆయా తేదీలలో నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుండి 12.45 నిమిషాల పాటు పరీక్ష సమయం ఉంటుందని, ఈ విషయాన్ని విద్యార్థులు సైతం గమనించాలని ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది.

## సొంతింటి నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం ఆర్థికసాయం

- పక్కాఇళ్లు నిర్మాణానికి దరఖాస్తుల ఆహ్వానం



అమరావతి, ప్రజాభూమి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పక్కా ఇల్లు లేనివారికి గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) 2.0 కింద రాష్ట్రంలో పక్కా ఇళ్లు నిర్మాణానికి దరఖాస్తులను ఆహ్వానించింది. బెనిఫిషయరీ ల్యాండ్ కన్‌స్ట్రక్షన్ (బీఎల్‌సీ) కింద అంటే భూమి ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారి వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. దరఖాస్తులను దాఖలు చేసుకునేందుకు ఈ నెల 14 వరకే గడువు ఉందని ప్రచారం జరుగుతోంది.

అయితే ఇప్పటి వరకు ఎటువంటి గడువు నిబంధన ఇవ్వలేదని సచివాలయ ఉద్యోగులు తెలిపారు. కేవలం దరఖాస్తుల స్వీకరణకు మాత్రమే ఆదేశాలు వచ్చాయని అన్నారు.అలాగే ఎన్ని ఇళ్లు మంజూరు చేస్తారనే దానిపై కూడా ఇంకా మార్గదర్శకాలు విడుదల కాలేదని, ఎన్ని దరఖాస్తులు దాఖలు అయితే అన్నింటికి మంజూరు చేసే అవకాశం ఉందని సచివాలయ ఉద్యోగులు తెలిపారు. ఒక వేళ తరువాత మార్గదర్శకాలు విడుదల అయితే, ఆ మార్గదర్శకాలు ప్రకారం ఇళ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతానికి అటువంటి మార్గదర్శకాలు ఏమీ విడుదల కాలేదని హిందుస్తాన్ టైమ్స్ తెలుగుకి తెలిపారు.

## ఏపీలో నూతన టూరిజం పాలసీ

- రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పనే లక్ష్యం
- కొత్త టూరిజం పాలసీని అమల్లోకి
- టూరిజానికి సరైన ప్రోత్సాహం, నిధుల కేటాయింపు
- ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి, ప్రజాభూమి

రాష్ట్రాలకు ఆదాయాన్ని తెచ్చే శాఖల్లో టూరిజం ఒకటి. సరైన మౌలిక సదుపాయాలు కల్పిస్తే టూరిజం నుంచి అధిక ఆదాయం పొందవచ్చనేదానికి కేరళ ఒక ఉదాహరణ నిలుస్తోంది. ఆ రాష్ట్ర ఆదాయంలో టూరిజంకు ప్రత్యేక స్థానం ఉంది. అలాగే ఆంధ్రప్రదేశ్ లో సైతం టూరిజం అభివృద్ధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. దేశంలోనే ప్రసిద్ధి చెందిన ఆలయాలు, బీచ్ లు, టూరిస్ట్ ప్రదేశాలకు ఏపీ కేంద్రంగా ఉంది. అయితే సరైన ప్రోత్సాహం లేక పర్యాటక అభివృద్ధికి నోచుకోవడంలేదు. గత ప్రభుత్వాలు సంక్షేమంపై దృష్టి పెట్టి, టూరిజాన్ని నిర్లక్ష్యం చేశాయనేది నిపుణుల అభిప్రాయం. టూరిజాన్ని ఆదాయ మార్గంతో పాటు ఉపాధి కల్పన వనరుగా చూడాలని ప్రభుత్వాలకు సూచిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుమల, శ్రీశైలం, విశాఖ బీచ్ లు, అరకు లోయ, కోనసీమ అందాలు ఇలా ఎన్నో పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. అయితే అవసరమైన నిధులు కేటాయించి ప్రోత్సహిస్తే... కేరళ తరహాలో ఏపీ కూడా పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందనే వాస్తవం. ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది. రానున్న ఐదేళ్లు (2024-29) ఏపీ టూరిజం పాలసీని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది.

రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పన అంశాలే లక్ష్యంగా నూతన టూరిజం పాలసీని అమల్లోకి తెస్తున్నట్లు స్పష్టం చేసింది. ఏపీలో పర్యాటక ప్రాజెక్టులకు సంబంధించి మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా నూతన పాలసీ ఉంటుందని పేర్కొంది. ఎకో టూరిజం, క్రూయిజ్ టూరిజం, బీచ్ సర్క్యూట్‌లు, బ్యాక్ వాటర్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు నూతన పాలసీ అనువుగా ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఈ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు పర్యాటక పాలసీ ఉంటుందని తెలిపింది. పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించడం, పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయడం, విదేశీ టూరిస్టులను ఆకర్షించేందుకు నూతన పాలసీని రూపొందించింది. విశాఖపట్నం, అరకు వ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి ప్రాంతాల్లో ఏడు యాంకర్ హబ్ లు ఏర్పాటు చేయబోతున్నట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఇటీవల తెలిపారు. అమరావతి-నాగార్జున కొండ, విశాఖపట్నం- తొట్లకొండ ప్రాంతాల్లో బుద్ధిస్ట్ సర్క్యూట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు, శైవక్షేత్రాలు ఆలయాలను కలిపేలా 10 సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తామన్నారు. కోస్టల్ టూరిజం సర్క్యూట్ లో భాగంగా విశాఖ, కాకినాడ, శ్రీకాకుళం, నెల్లూరు, మచిలీపట్నం ప్రాంతాల్లో ఐదు బీచ్ సర్క్యూట్ లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రివర్ టూరిజం సర్క్యూట్, 2 క్రూయిజ్ టూరిజం సర్క్యూట్ లను అభివృద్ధి చేస్తామన్నారు. శ్రీకాకుళం-విశాఖ, తూర్పుగోదావరి-గుంటూరు, కర్నూలు- నెల్లూరులలో ఎకో టూరిజం సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో టూరిజం అభివృద్ధి మరిన్ని అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. సుదీర్ఘమైన సముద్ర తీరం, పచ్చని వాతావరణం, ప్రముఖ ఆలయాలు,నదుల్లో బోటింగ్, ఇతర రాష్ట్రాలు దేశాలతో సులభమైన కనెక్టివిటీ.. ఇలా టూరిజానికి అనుకూలమైన ఎన్నో అంశాలు ఏపీలో ఉన్నాయి. వీటన్నింటికీ ప్రభుత్వ ప్రోత్సాహం, నిధుల కేటాయింపు ఉంటే ఏపీలో టూరిజం మరో అడుగు ముందుకు వేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్

- కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ప్రజాభూమి



2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించుకోబోతున్నామన్నారు. అలాగే, 2040 నాటికి చంద్రుడిపై భారతీయుడు కాలుమోపుతారన్నారు. ఫిబ్రవరి 27న తిరువనంతపురంలో గగన్‌యాన్ మిషన్‌ను సంబంధించిన వ్యోమగాముల పేర్లను ప్రకటించిన అనంతరం.. ప్రధాని నరేంద్ర మోదీ 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని చెప్పారు. ఇప్పుడు ఈ కల త్వరలోనే నెరవేరబోతున్నది. ప్రస్తుతం దేశాలకు స్పేస్‌స్టేషన్స్ ఉన్నాయి. భారత్ సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తే.. చారిత్రాత్మక విజయంతో పాటు సొంత స్పేస్‌స్టేషన్ ఉన్న మూడోదేశంగా నిలువనున్నది. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ భారత్ స్పేస్ స్టేషన్ కోసం ప్రణాళికలు రూపొందించింది. 52 టన్నుల బీఏఎస్ తొలుత ముగ్గురు వ్యోమగాములు వెళ్లొచ్చు. భవిష్యత్‌లో దాని సామర్థ్యాన్ని ఆరుకి పెంచే యోచనలో ఉన్నది. బెంగళూరులోని యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో జరిగిన కన్నడ సాంకేతిక సదస్సులో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. బీఏఎస్ అనేది లైఫ్ సైన్సెస్, మెడిసిన్ రంగాల్లో శాస్త్రీయ పరిశోధనలకు మద్దతు ఇచ్చేందుకు, అంతరిక్ష పరిశోధనలను మెరుగుపరిచేందుకు భారత్ అభివృద్ధి చేస్తున్న మాడ్యులర్ స్పేస్ స్టేషన్. తొలి మాడ్యుల్ 2028లో ఎల్‌వీఎం3 వాహకనౌక ద్వారా ప్రారంభించనున్నట్లు భావిస్తున్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత స్పేస్‌స్టేషన్ రూపుదిద్దుకుంటుంది. స్పేస్‌స్టేషన్ మాడ్యుల్స్‌ని పలు దశల్లో నింగిలోకి పంపి.. ఆ తర్వాత అంతరిక్షంలోనే వాటిని అనుసంధానిస్తారు. 2035 నాటికి స్పేస్‌స్టేషన్ పూర్తవుతుంది. ప్రస్తుతం విశ్వంలో ఒకే స్పేస్‌స్టేషన్ ఉన్నది. దీన్ని నానా అనేక దేశాల సహకారంతో నిర్మించింది. ప్రస్తుతం చైనా సైతం సొంతంగా ఇంటర్‌నేషనల్ స్పేస్‌స్టేషన్‌ను నిర్మిస్తున్నది. భారత్ సైతం బీఎస్‌ఏని నిర్మిస్తే మూడోదేశంగా నిలువనున్నది. ఈ స్టేషన్‌కు భారత అంతరిక్ష కేంద్రంగా నామకరణం చేశారు. ఇది భవిష్యత్తులో అంతరిక్ష యాత్రల కోసం మైక్రోగ్రావిటీ, మానవ ఆరోగ్యం, లైఫ్ సస్టెయినింగ్ టెక్నాలజీస్‌పై అధ్యయనానికి అనుమతి ఇస్తుంది. అమెరికా, చైనా దేశాలు ఇప్పటికే తమ వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపుతున్నాయి. తాజాగా ఆ జాబితాలో భారత్ పేరు సైతం చేరనున్నది. ఈ ప్రాజెక్ట్ లక్ష్యం యువ శాస్త్రవేత్తలను ప్రేరేపించడంతో పాటు అంతరిక్షరంగంలో కొత్త వ్యాపార అవకాశాలను సృష్టించడం. చంద్రయాన్-1తో చంద్రుడిపై తొలిసారిగా నీటిజాడలను గుర్తించింది. ఆ తర్వాత చంద్రయాన్-3తో దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలిదేశంగా ఇస్రో నిలిచింది. భారత్ స్పేస్ స్టేషన్ సైతం గర్వకారణంగా నిలువనున్నది. అదే సమయంలో అంతరిక్ష పరిశోధనల్లో భారత దేశ స్థానాన్ని సుస్థిరం చేయనున్నది.

# బండి సైలెన్సర్ మారిస్తే క్రిమినల్ కేసులు

- టూ వీలర్స్‌కు వరంగల్ పోలీసుల హెచ్చరిక

వరంగల్, ప్రజాభూమి



ద్విచక్ర వాహనాలకు కంపెనీతో వచ్చిన సైలెన్సర్ మారిస్తే%s% చట్టరీత్యా నేరమే కాకుండా దాని నుంచి వచ్చే సౌండ్స్ తో పెద్ద ఎత్తున శబ్ద కాలుష్యం, జనాలకు ఇబ్బంది కూడా కలుగుతోంది. ఈ నేపథ్యంలో వరంగల్ పోలీసులు బైక్ సైలెన్సర్లు మార్చే బైకర్లపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ ఏడాది ఇప్పటికే వరంగల్ కమిషనరేట్ వ్యాప్తంగా వెయ్యికిపైగా సైలెన్సర్లు స్వాధీనం చేసుకోగా.. ఇకనుంచి బండి సైలెన్సర్ మారిస్తే సంబంధిత ఓనర్ల పై క్రిమినల్ కేసులు బుక్ చేసేందుకు రెడీ అవుతున్నారు. కేసుల బారిన పడకుండా యువత సైలెన్సర్ శబ్దాలకు దూరంగా వరంగల్ పోలీసులు సూచిస్తున్నారు. బండ్లను స్టేటస్ సింబల్ గా భావిస్తున్న కొందరు స్టూడెంట్స్, యూత్ స్పోర్ట్స్ బైక్ లు, బుల్లెట్లను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. ఇక రోడ్లపై వెళ్లే సమయంలో తామే స్పెషల్ అట్రాక్షన్ గా కనిపించాలనే ఉద్దేశంతో బండ్లకు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లు మార్చేస్తున్నారు. పెద్ద శబ్దం వచ్చే సైలెన్సర్లను బిగించుకుంటున్నారు. ఇందుకు సైలెన్సర్లను బట్టి రూ.5 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. ఆ తరువాత పెద్ద సౌండ్స్ తో మెయిన్ రోడ్లపై పరుగులు తీస్తున్నారు. వాస్తవానికి ఇలా సైలెన్సర్ మార్చడం మోటార్ వెహికిల్ యాక్ట్ సెక్షన్ 183 ప్రకారం నేరం. దీంతోనే వరంగల్ ట్రాఫిక్ పోలీసులు ఇటీవల సైలెన్సర్లపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఈ మేరకు వరంగల్ నగరంలోని హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రాఫిక్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ రైడ్స్ నిర్వహించారు. ఈ ఏడాది ఇప్పటివరకు మొత్తంగా 1,142 సైలెన్సర్లు సీజ్ చేశారు. అందులో అత్యధికంగా హనుమకొండ స్టేషన్ పరిధిలో 470, కాజీపేట స్టేషన్ పరిధిలో 352, వరంగల్ స్టేషన్ పరిధిలో 320 సైలెన్సర్లను సీజ్ చేశారు. అనంతరం రోడ్డు రోలర్ల సహాయంతో ధ్వంసం చేశారు. మోటార్ వెహికిల్ యాక్ట్ సెక్షన్ 183 ప్రకారం సైలెన్సర్ మార్పు విషయాన్ని సీరియస్ గా తీసుకున్న పోలీసులు.. ఇకనుంచి పెద్ద సౌండ్స్ చేసే సైలెన్సర్లు అమర్చిన బైకులపై కఠిన చర్యలు చేపట్టేందుకు రెడీ అవుతున్నారు. ఈ మేరకు బండి ఓనర్లపై క్రిమినల్ నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. అంతేగాకుండా బండిని సీజ్ చేయడంతో పాటు మూడు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని స్పష్టం చేస్తున్నారు. పిల్లల బండ్లపై తల్లిదండ్రులు కూడా నిఘా పెట్టాలని, పిల్లలు సైలెన్సర్లు మార్చినా తల్లిదండ్రులు కూడా కౌన్సిలింగ్ ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

## సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా నాగబాబు..!

అమరావతి, ప్రజాభూమి



ప్రముఖ నటుడు, మెగాబ్రదర్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలో కీలక పదవి వరించిన విషయం తెలిసిందే. ఏపీ కేబినెట్‌లో ఆయనకు చోటు లభించింది. నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటు న్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు రెండు రోజుల క్రితం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఏ మంత్రిత్వ శాఖ కేటాయిస్తారనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశం అటు సినీ, ఇటు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. అయితే, తాజాగా అందుతున్న సమాచారం మేరకు నాగబాబుకు సినిమాటోగ్రఫీ శాఖను కూటమి ప్రభుత్వం అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం జనసేన పార్టీ నేత కందుల దుర్గేశ్ ఈ శాఖను నిర్వర్తిస్తున్నారు. దీంతోపాటు టూరిజం శాఖ కూడా దుర్గేశ్ వద్దే ఉంది. అయితే, దుర్గేశ్ నుంచి సినిమా టోగ్రఫీ శాఖను నాగబాబుకు అప్పగించాలని కూటమి ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. దుర్గేశ్ సొంత పార్టీ నేతే కావడంతో ఆయన నుంచి ఈ శాఖను నాగబాబుకు బదిలీ చేయడం సులభతరం అవుతుందనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఇక చిత్రపరిశ్రమకు చెందిన నాగబాబుకు ఈశాఖ కేటాయించడం వల్ల ఇటు ఇండస్ట్రీ, అటు ప్రభుత్వం మధ్య వారధిగా ఉంటారని అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో గనుల శాఖ ఇస్తారనే ప్రచారం కూడా జరుగుతోంది. ఈ అంశంపై మరో రెండు లేదా మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఢిల్లీలో దారుణంగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

- అధ్వాన స్థితిలో గాలిలో నాణ్యత

న్యూఢిల్లీ, ప్రజాభూమి



ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దేశ రాజధాని ఢిల్లీ, జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరిగింది. ఢిల్లీలో ఈ సీజన్‌లో అత్యంత శీతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇవాళ ఉదయం రాజధానిలో ఉష్ణోగ్రతలు 4.9 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ప్రజలు చలికి గజగజ వణికిపోతున్నారు. నిరాశ్రయులు నైట్ షెల్టర్లలో ఆశ్రయం పొందుతున్నారు.చలికి తోడు ఢిల్లీలో వాయు కాలుష్యం అధ్వాన స్థితిలోనే కొనసాగుతోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. ఇవాళ ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 209గా నమోదైంది. ఆనంద్ విహార్ ప్రాంతంలో ఏక్యూఐ 218గా, అశోక్ విహార్‌లో 227, ద్వారకాలో 250, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 218గా నమోదయ్యాయి. ఇక ఆయా నగర్‌లో 148, బురారీ క్రాసింగ్ వద్ద 187, ఛాందినీ చౌక్ ప్రాంతంలో 181, డీటీయూలో 165గా ఏక్యూఐ నమోదైనట్లు సీపీసీబీ తెలిపింది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

## విశాఖలో గూగుల్ ఆఫీస్

- ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం
- కలెక్టర్ల సమావేశంలో ప్రకటించిన సిఎం చంద్రబాబు



అమరావతి,ప్రజాభూమి

ఆంధ్రప్రదేశ్‌కు మరో ప్రతిష్టాత్మకంగా సంస్థ రానుంది. ప్రపంచంలోనే దిగ్గజ సంస్థగా పేరున్న గూగుల్ తన కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించబోతోంది. ఆ సంస్థ ప్రతినిధులు సీఎం చంద్రబాబుతో సమావేశమై చర్చలు జరిపారు. విశాఖ కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభించేందుకు కూడా ఒప్పందం చేసుకున్నారు.

ఈ విషయాన్ని కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. నిరంతరం శ్రమిస్తుంటేనే ఫలితాలు వస్తాయని ప్రయత్నాన్ని ఆపకూడదని వారికి సూచించారు. విశాఖ కేంద్రంగా గూగుల్ కంపెనీ తన కార్యకలాపాలను ప్రారంభించబోతోందని చెప్పారు. ఇది మంత్రి లోకేష్ పట్టుదలతో సాధ్యమైందన్నారు. గూగుల్ ఆఫీస్ యాక్టివిటీస్ ప్రారంభమైతే విశాఖ చరిత్ర మారిపోతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. అందుకే నిరంతరం ప్రయత్నిస్తూ ఉంటే కచ్చితంగా మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ప్రస్తుతం కాలంలో హార్డ్ వర్క్‌తో సాధ్యం కాని పనులు స్మార్ట్ వర్క్‌తో పూర్తి అవుతున్నాయని చెప్పుకొచ్చారు. మొదటి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కి రాష్ట్రంలో చీకటి అమలుకొని ఉందని ఇప్పుడు రెండో కాన్ఫరెన్స్ నాటికి వెలుగు వస్తున్నాయని అన్నారు చంద్రబాబు. గవర్నమెంట్ విజన్ తెలియజేయడానికి ఈ కాన్ఫరెన్స్ ఉపయోగపడుతుందని చెప్పారు. టెక్నాలజీ ద్వారా రాష్ట్రంలో గంజాయి నీ నిర్మూలిస్తున్నామన్నారు. గతంలో పదో తేదీకి కూడా జీతాలు రాని పరిస్థితి ఉండేదని ఇప్పుడు ఒకటో తేదీకి జీతాలు పడుతున్నాయని వివరించారు.

# టాప్-30లో చోటు కోల్పోయిన రోహిత్ శర్మ



ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో భారత బ్యాటర్లు పెద్ద స్కోర్లు చేయడంలో విఫలమయ్యారు. ముఖ్యంగా రోహిత్ శర్మ,విరాట్ కోహ్లీ లాంటి ప్రముఖులు అంచనాలను అందుకోలేకపోయారు, దీని ప్రభావం వారి ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌పై స్పష్టంగా కనిపించింది. తాజా ర్యాంకింగ్స్ ప్రకారం,రోహిత్ శర్మ టాప్-30లో స్థానం దక్కించుకోలేకపోయాడు. ఆరు స్థానాలు దిగజారి 31వ స్థానానికి చేరుకున్నాడు. విరాట్ కోహ్లీ ఐదు స్థానాలు కోల్పోయి 20వ ర్యాంక్‌లో నిలిచాడు. యశస్వి జైస్వాల్ నాలుగో స్థానంలో కొనసాగుతుండగా, రిషభ్ పంత్ మూడు స్థానాలు దిగజారి 9వ ర్యాంక్‌కు పడిపోయాడు. శుభ్‌మన్ గిల్ ఒకస్థానం మెరుగుపరుచుకుని 17వ ర్యాంక్‌లో నిలిచాడు, అయితే నితీశ్ కుమార్ రెడ్డి ఆరు స్థానాలు ఎగబాకి 69వ స్థానాన్ని సాధించాడు. ఇంగ్లాండ్ యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (898) ఒక్క పాయింట్ తేడాతో జో రూట్ (897)ను వెనక్కి నెట్టి అగ్రస్థానాన్ని చేపట్టాడు. భారత్‌తో పింక్ టెస్టులో అద్భుతమైన శతకం బాదిన ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ టాప్-10లో చేరాడు. అతను ఆరు స్థానాలు ఎగబాకి ఐదో స్థానంలో నిలిచాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో జస్‌ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు, కాగా అశ్విన్ ఒక స్థానం డౌన్ ఐదులో, రవీంద్ర జడేజా ఆరో స్థానంలో ఉన్నాడు. ఆల్‌రౌండర్ల విభాగంలో పెద్దగా మార్పులు జరగలేదు. ఇక, ఆసీస్, భారత్ మధ్య మూడో టెస్టు డిసెంబరు 14న గబ్బా స్టేడియం వేదికగా ప్రారంభంకానుంది.

## భారత మాజీ రెజ్లర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే
# వినేష్ ఫోగట్ అరుదైన ఘనత



భారత మాజీ రెజ్లర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే వినేష్ ఫోగట్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ప్రముఖ సెర్చ్ ఇంజిన్ గూగుల్ వేదికగా ఈ ఏడాది అత్యధికమంది సెర్చ్ చేసిన భారత వ్యక్తుల్లో వినేష్ ఫోగట్ టాప్‌లో నిలిచారు. అత్యధిక మంది వినేష్ ఫోగట్ కోసం గూగుల్‌ను ఆశ్రయించారు. ఈ ఏడాది ముగుస్తున్న నేపథ్యంలో గూగుల్ తమ టాప్ ట్రెండింగ్స్‌ను విడుదల చేసింది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా భారత స్టార్ రెజ్లర్లు చేపట్టిన ఉద్యమంలో వినేష్ ఫోగట్ చురుకుగా పాల్గొన్నారు. ఈ ఉద్యమం భారత రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆ తర్వాత పారిస్ ఒలింపిక్స్‌లో వినేష్ ఫోగట్ తృటిలో బంగారు పతకాన్ని చేజార్చుకున్నారు. మహిళల 50 కేజీల ఫ్రీ స్టైల్ విభాగంలో అసాధారణ ప్రదర్శనతో ఫైనల్ చేరి రజత పతకం ఖాయం చేసుకున్న వినేష్ ఫోగట్ ఫైనల్‌కు ముందు అనర్హత వేటుకు గురయ్యారు. నిర్ణీత బరువు కన్నా 100 గ్రాములు అధిక బరువు ఉండటంతో వినేష్ ఫోగట్‌ను డిస్క్వాలిఫై చేశారు. దీనిపై ఆమె న్యాయ పోరాటం చేసినా ఫలితం దక్కలేదు. దాంతో ఒలింపిక్ మెడల్ సాధించాలనే వినేష్ ఫోగట్ కల నెరవేరలేదు. ఒలింపిక్స్ అనంతరం రెజ్లింగ్‌కు వీడ్కోలు పలికిన వినేష్ ఫోగట్.. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో జులానా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. దాంతోనే ఈ ఏడాదంతా వినేష్ ఫోగట్ వార్తల్లో నిలిచారు. దాంతో ఆమె పేరు టాప్ మోస్ట్ సెర్చ్‌డ్ జాబితాలో నిలిచింది. వినేష్ ఫోగట్ తర్వాత బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ గురించి నెటిజన్లు ఎక్కువ సెర్చ్ చేశారు. ఈ ఏడాది అత్యధికంగా సెర్చ్ చేసిన టాప్-10 వ్యక్తుల జాబితాల్లో వినేష్ ఫోగట్, నితీష్ కుమార్‌తో పాటు చిరాగ్ పస్వాన్, హార్దిక్ పాండ్యా, టాలీవుడ్ పవర్ స్టార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, శశాంక్ సింగ్, పూనమ్ పాండే, రాధికా మర్చంట్, అభిషేక్ శర్మ, లక్ష్యసేన్‌లు ఉన్నారు. క్రీడల నుంచి వినేష్ ఫోగట్‌తో పాటు హార్దిక్ పాండ్యా, శశాంక్ సింగ్, అభిషేక్ శర్మ, లక్ష్యసేన్‌లు చోటు దక్కించుకున్నారు.

# బ్రిస్బేన్ టెస్ట్‌లో టీమిండియా గెలిచేనా?




ఆస్ట్రేలియా పర్యటనలో అడిలైడ్ టెస్టులో భారత క్రికెట్ జట్టు ఓటమి పాలైంది. దీంతో డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడేందుకు కూడా ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఎందుకంటే, ఒక్క ఓటమితో అగ్రస్థానం నుంచి మూడో స్థానానికి పడిపోయింది. అయితే, భారత బ్యాటర్లు ఘోరంగా విఫలమవ్వడం ఆందోళన కలిగిస్తోంది. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ భారత జట్టు 200 పరుగుల మార్కును కూడా అందుకోలేకపోయింది. ఆస్ట్రేలియా టూర్‌లో అడిలైడ్ టెస్టులో భారత క్రికెట్ జట్టు ఓడిపోయింది. పింక్ బాల్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత బ్యాట్స్‌మెన్స్ ఘోరంగా విఫలమయ్యారు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ భారత జట్టు 200 పరుగుల మార్కును కూడా అందుకోలేకపోయింది. తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు మాత్రమే చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో 175 పరుగులు మాత్రమే చేయగలిగింది.ఫలితంగా మూడు రోజుల్లోనే భారత్ 10 వికెట్ల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. దీంతో పెర్త్ టెస్టులో విజయం సాధించి సిరీస్‌లో సాధించిన ఆధిక్యాన్ని భారత్ కోల్పోయింది. ఇప్పుడు మూడో టెస్టు బ్రిస్బేన్‌లో జరగనుంది. అయితే, ఈ మ్యాచ్‌కు ముందు గత ఐదు టెస్టుల్లో భారత జట్టు బ్యాటింగ్ గణాంకాలు వెల్లడయ్యాయి. ఇది చూసిన అభిమానులు తలలు పట్టుకుంటున్నారు. గత ఐదు టెస్టుల్లో భారత జట్టు బ్యాటింగ్ ఘోరంగా నిరాశపరిచింది. వీటిలో న్యూజిలాండ్‌తో మూడు టెస్టులు, ఆస్ట్రేలియాతో రెండు టెస్టులు ఉన్నాయి. ఈ ఐదు టెస్టుల్లో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ సగటు 15.28 మాత్రమే. రెండో ఇన్నింగ్స్‌లో స్వల్ప మెరుగుదల ఉన్నప్పటికీ ఈ సగటు 29.84గా ఉంది. గత ఐదు టెస్టుల్లో భారత్ 10 ఇన్నింగ్స్‌ల్లో ఆరింటిలో 200 పరుగులు కూడా చేయలేకపోయింది. ఈ కారణంగానే కివీ జట్టుపై 3-0తో వైట్‌వాష్ అయింది. జస్ప్రీత్ బుమ్రా అద్భుతమైన బౌలింగ్ పెర్త్‌లో విజయానికి దారితీసింది. అయితే, అతను అడిలైడ్‌లో వెనుకబడినప్పుడు, భారత్ ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. గత ఐదు టెస్టుల్లో భారత బ్యాట్స్‌మెన్స్ ఎనిమిది అర్ధ సెంచరీలు, మూడు సెంచరీలు మాత్రమే చేయగలిగారు. తొలి ఇన్నింగ్స్‌లో రెండు అర్ధసెంచరీలు నమోదు కాగా ఎలాంటి సెంచరీ నమోదు కాలేదు. రెండో ఇన్నింగ్స్‌లో మూడు సెంచరీలు, ఆరు హాఫ్ సెంచరీలు వచ్చాయి. ఈ సెంచరీలను సర్ఫరాజ్ ఖాన్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ నమోదు చేశారు. గత ఐదు టెస్టుల్లో భారత బ్యాట్స్‌మెన్ ఖాతా తెరవకుండానే 20 సార్లు అవుటయ్యారు. ఇందులో తొలి ఇన్నింగ్స్‌లో 15 జీరోలుగా రాగా, రెండో ఇన్నింగ్స్‌లో ఐదు డకౌట్‌లు వచ్చాయి. ఇది చాలా ఆందోళన కలిగించే అంశం. ఆస్ట్రేలియాతో జరిగిన గత రెండు టెస్టుల్లో 20 మందిలో ఆరు డకౌట్లు వచ్చాయి.

## బంగ్లాదేశ్‌పై వెస్టిండీస్
# ఘన విజయం
### రెండో వన్డేలో వెస్టిండీస్ ఏడు వికెట్ల తేడాతో విజయం



వార్నర్ పార్క్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో వన్డేలో వెస్టిండీస్ ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో కైవసం చేసుకుంది. బంగ్లాదేశ్‌పై 2014 నుంచి వెస్టిండీస్ వన్డే సిరీస్ గెలవడం ఇదే ప్రథమం. ఆల్‌రౌండ్ షోతో సత్తాచాటి దశాబ్దం తర్వాత బంగ్లాపై వన్డే సిరీస్ విజయాన్ని అందుకుంది. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు విండీస్ వరుసగా 11 వన్డేలు ఓడిపోవడం గమనార్హం. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 45.5 ఓవర్లలో 227 పరుగులకు ఆలౌటైంది. మహ్మదుల్లా (62బీ 92 బంతుల్లో, 2 ఫోర్లు, 4 సిక్సర్లు), తంజిద్ హసన్ (46బీ 33 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు), తంజిమ్ హసన్ షకిబ్ (45బీ 62 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో జేడెన్ సీల్స్ నాలుగు (4/22) వికెట్లు పడగొట్టాడు. మోటియ్ రెండు (2/36), మిండ్లే (1/45), షెఫర్డ్ (1/50), గ్రీవ్స్ (1/44), రోస్టన్ ఛేజ్ (1/18) తలో వికెట్ తీశారు. బంగ్లాదేశ్ 117 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయింది. కానీ మహ్మదుల్లా-తంజిమ్ హసన్ షకిబ్ ఎనిమిదో వికెట్‌కు 92 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వన్డేల్లో బంగ్లాదేశ్‌కు ఎనిమిదో వికెట్‌కు ఇదే అత్యుత్తమ భాగస్వామ్యం. కాగా, అనంతరం ఛేదనకు దిగిన వెస్టిండీస్ 36.5 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. ఓపెనర్ బ్రాండన్ కింగ్ (82బీ 76 బంతుల్లో, 8 ఫోర్లు, 3 సిక్సర్లు) చెలరేగాడు. ఎవిన్ లూయిస్ (49బీ 62 బంతుల్లో, 2 ఫోర్లు, 4 సిక్సర్లు), కార్టీ (45బీ 47 బంతుల్లో, 7 ఫోర్లు) రాణించారు. షై హెూప్ (17 నాటౌట్‌బీ 21 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్), రూథర్‌ఫర్డ్ (24 నాటౌట్‌బీ 15 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్సర్లు) జట్టును విజయతీరాలకు చేర్చాడు. బంగ్లాదేశ్ బౌలర్లలో నహిద్ రాణా (1/36), రిషద్ హెుస్సేన్ (1/53), అఫిఫ్ హెుస్సేన్ (1/12) తలో వికెట్ తీశారు. కాగా, సిరీస్‌లో మిగిలిన నామమాత్రపు వన్డే గురువారం జరగనుంది.

## ఐసీసీ టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో
# అగ్రస్థానంలో హ్యారీ బ్రూక్



ఐసీసీ టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ రైజింగ్ స్టార్ హ్యారీ బ్రూక్ అగ్రస్థానానికి ఎగబాకాడు. తన సహచర ఆటగాడు జో రూట్‌ను వెనక్కినెట్టి వరల్డ్ నంబర్ వన్ టెస్టు బ్యాటర్‌గా నిలిచాడు. న్యూజిలాండ్‌పై సెంచరీ బాది ర్యాంకింగ్స్‌లో దుమ్మురేపాడు. రూట్ కంటే ఒక్క పాయింటు ఎక్కువ సాధించి టాపర్‌గా నిలిచాడు. రూట్‌కు 897 రేటింగ్ పాయింట్లు కాగా, 25 ఏళ్ల హ్యారీ బ్రూక్ 897 పాయింట్లతో కొనసాగుతున్నాడు.ఈ ఏడాది జులైలో న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ నుంచి జో రూట్ అగ్రస్థానాన్ని అందుకున్నాడు. తన కెరీర్‌లో ఇప్పటివరకు తొమ్మిది సార్లు నంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగిన రూట్.. బ్రూక్ రాకతో రెండో స్థానానికి పడిపోయాడు. కాగా, అడిలైడ్ టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 140 పరుగులతో సత్తాచాటిన ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ ఆరు స్థానాలు ఎగబాకి అయిదో ర్యాంక్‌కు చేరుకున్నాడు. శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో 78, 66 పరుగులతో సత్తాచాటిన దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుమా మూడు ర్యాంక్‌లు మెరుగుపర్చుకుని ఏడో స్థానంలో ఉన్నాడు. మూడు, నాలుగు స్థానాల్లో కేన్ విలియమ్సన్, యశస్వీ జైస్వాల్ ఉన్నారు. టాప్-10లో భారత బ్యాటర్లలో జైస్వాల్‌తో పాటు రిషభ్ పంత్ ఉన్నాడు. మూడు స్థానాలు కోల్పోయి తొమ్మిదో ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. విరాట్ కోహ్లీ ఆరు స్థానాలు కోల్పోయి 20వ ర్యాంక్‌లో నిలిచాడు.పెర్త్ టెస్టులో అజేయ సెంచరీ చేసిన కోహ్లీ అడిలైడ్ టెస్టులో 7, 11 పరుగులు చేశాడు. మరోవైపు బౌలింగ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అడిలైడ్ టెస్టులో రాణించిన ప్యాట్ కమిన్స్ నాలుగో స్థానానికి, మిచెల్ స్టార్క్ 11వ స్థానానికి ఎగబాకారు. ఇక టెస్టు ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా తన అగ్రస్థానాన్ని కాపాడుకున్నాడు. బంగ్లాదేశ్ కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ రెండు స్థానాలు ఎగబాకి రెండో స్థానానికి చేరుకున్నాడు. కాగా ప్రస్తుత క్రికెట్ ఫ్యాబ్ 4లో భాగమైన ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్, ప్రపంచంలో అత్యుత్తమ ఆటగాడు ఎవరో చెప్పాడు. భారత యువ ఆటగాళ్లైన యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్‌లలలో రూట్ ఒక్కరిని కూడా అత్యుత్తమ ఆటగాడిగా పరిగణించలేదు. అతను తన సహచర ఆటగాడు హ్యారీ బ్రూక్‌ను అత్యుత్తమ ఆటగాడిగా పేర్కొన్నాడు.అతను ప్రపంచంలో అత్యుత్తమ ఆటగాడని ప్రశంసించాడు. 25 ఏళ్ల హ్యారీ బ్రూక్, న్యూజిలాండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో రెండు వరుస మ్యాచ్‌ల్లో సెంచరీలు సాధించాడు. 2022లో క్రికెట్ ప్రపంచంలో అడుగుపెట్టిన అతను 23 మ్యాచ్‌ల్లో 8 శతకాలు సాధించడం విశేషంగా చెప్పవచ్చు. ప్రస్తుతం అతను చాలా మంచి ఫామ్‌లో ఉన్నాడు.రూట్ బ్రూక్ గురించి మాట్లాడుతూ,"ప్రస్తుతానికి హ్యారీ బ్రూక్ ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాడు. అతను ఒత్తిడిని తట్టుకుని ఆడే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాడు. మైదానంలో అన్ని వైపులా షాట్లు ఆడుతూ, సిక్స్ కోసం తల మీదుగా స్కూప్ షాట్ అద్భుతంగా ఆడతాడు,"అని పేర్కొన్నాడు.హ్యారీ బ్రూక్ ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో గొప్ప ప్రదర్శన ఇచ్చాడు.మొదటి టెస్టులో అతను 171 పరుగులు చేసి,జట్టు 8 వికెట్లతో విజయాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. రెండో టెస్టులో, మొదటి ఇన్నింగ్స్‌లో 123 పరుగులు చేసి మరో శతకం సాధించిన బ్రూక్, రెండో ఇన్నింగ్స్‌లో 55 పరుగులు చేశాడు, దీంతో ఇంగ్లాండ్ 323 పరుగులతో న్యూజిలాండ్‌ను ఓడించింది.

# ఛాంపియన్స్ ట్రోఫీ 2025 రద్దు చేయండి!
### పాక్ మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ సంచలన వ్యాఖ్యలు



2025 ఛాంపియన్స్ ట్రోఫీ పై పాకిస్థాన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్‌లో చర్చనీయాంశమయ్యాయి. అతను ఈ టోర్నమెంట్ జరగకూడదని వ్యాఖ్యానించడమే కాకుండా, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు( ముందుగానే ఈ నిర్ణయాన్ని సూచించాడు. లతీఫ్ మాట్లాడుతూ, భారత జట్టు మ్యాచ్‌ల కోసం పాకిస్థాన్‌కు రావడానికి నిరాకరిస్తున్న భయంకరమైన అవకాశం లేదు అని, బీసీసీఐ చర్యకు ఎదురుగా, పిసిబి ముందుగానే ఛాంపియన్స్ ట్రోఫీని రద్దు చేయాలనే నిర్ణయం తీసుకోవాలి అని సూచించారు. గతంలో క్రికెట్‌లోనూ, ఇతర రంగాల్లోనూ పాకిస్థాన్ బలిపశువుగా మారిందని అన్నారు. భారతదేశానికి భిన్నమైన నిర్ణయం తీసుకుంటే, పాకిస్థాన్ తన గౌరవాన్ని నిలుపుకుంటుందని లతీఫ్ పేర్కొన్నారు. వాస్తవానికి ఈ టోర్నమెంట్ పాకిస్థాన్‌లో నిర్వహించాల్సి ఉంది, అయితే భద్రతా కారణాలను ప్రస్తావిస్తూ భారత క్రికెట్ నియంత్రణ మండలి తమ జట్టును పాకిస్తాన్‌కు పంపించడాన్ని తిరస్కరించింది. ఐసిసి హైబ్రిడ్ మోడల్‌ని ప్రతిపాదిస్తూ, భారత్ తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడాలని సూచించింది, మిగిలిన టోర్నమెంట్ పాకిస్థాన్‌లో జరుగుతుంది. ఐసిసి, బీసీసీఐకి అనుకూలంగా వ్యవహరించడం వల్లే పాకిస్థాన్ నష్టపోతుందని లతీఫ్ భావించాడు. ఒకసారి పిసిబి ఘాటైన నిర్ణయం తీసుకుంటే, అది క్రికెట్ సమాజానికి బలమైన సంకేతంగా నిలుస్తుంది అని, భవిష్యత్తులో మరింత గౌరవాన్ని తీసుకొస్తుంది అని లతీఫ్ అన్నారు. అయితే ఈరోజున ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ గురించి ఒక నిర్ణయం తీసుకోనుంది. పిసిబి హైబ్రిడ్ మోడల్‌కి ఇప్పటికే అంగీకరించింది, భవిష్యత్‌లో అటువంటి మోడల్స్‌కు సంబంధించి స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతోంది. ఈ మొత్తం పరిణామం క్రికెట్ ప్రపంచంలో పాకిస్థాన్, భారత్ మధ్య ఉన్న రాజకీయ విభేదాలపై కొత్త చర్చను తెరపైకి తెచ్చింది. రషీద్ లతీఫ్ వ్యాఖ్యలు, ఈ టోర్నమెంట్‌పై ముందస్తు నిర్ణయం తీసుకోవడం అవసరం అన్నదాని మీద గట్టి దృష్టిని ఆకర్షించింది.



అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ జంట ఈ నెల 4న వివాహంతో ఒకటయ్యారు. అన్నపూర్ణ స్టూడియోలో కొద్దిమంది బంధువులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రస్తుతం శోభితకు సంబంధించిన వీడియో నెట్టింట్ వైరల్‌గా మారింది. పెళ్లి కూతురు గెటప్‌లో ఉన్న శోభిత పాటకు స్టెప్పులేసింది. అల్లు అర్జున్ 'సరైనోడు' చిత్రంలోని 'బ్లాక్ బస్టర్' సాంగ్‌కు స్టెప్పులేసింది. ఈ సందర్భంగా శ్రద్ధా నాకు పెళ్లవుతోంది.. నాకు సిగ్గేస్తోందంటూ.. అదే సమయంలో ఈ పాట ప్లే కావడంతో శోభిత స్టెప్పులేసింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతున్నది. ఈ వీడియోను చూసిన పలువురు శోభితను ప్రశంసించారు. పెళ్లిని బాగా ఎంజాయ్ చేశారని.. సంతోషంగా కనిపిస్తున్నారని పలువురు కామెంట్స్ చేయగా.. సింప్లీ సూపర్బ్ డ్యాన్స్ అంటూ మరికొందరు స్పందించారు. సమంతతో నాగ చైతన్య విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత శోభితతో రిలేషన్‌లో ఉన్నారు. ఈ క్రమంలో ఈ నెల 4న సంప్రదాయబద్ధంగా పెళ్లి చేసుకున్నారు. పెద్దగా సందడి లేకుండా సింపుల్‌గా పెళ్లి చేసుకున్నారు.

# పెళ్లిలో అదిరిపోయే స్టెప్పులేసిన శోభిత

## పెళ్లికి సిద్ధమైన సమంత

### - 2025 ప్రేమించే భాగస్వామి అంటూ పోస్టు

స్టార్ నటి సమంతతో విడాకుల అనంతరం అక్కినేని నాగచైతన్య రెండో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గతవారం శోభితతో వివాహ బంధం లోకి అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో సమంత సైతం మరో పెళ్లికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు సామ్ షేర్ చేసిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. 2025లో నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని, పిల్లల్ని కోరుకుంటున్నట్లు ఆ పోస్ట్‌లో ఉంది. వృషభ, కన్య,మకర రాశి వారు 2025లో వీటిని పొందే అవకాశం ఎక్కువగా ఉంది అంటూ సామ్ ఓ పోస్ట్ తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. ఆ పోస్ట్‌లో 2025 ఏడాదిలో ఈ మూడు రాశుల వారికి ఎలా ఉందో తెలియజెప్పే జాబితాను పంచుకుంది. ఈ మూడు రాశుల వారు వచ్చే ఏడాది బిజీబిజీగా గడుపుతారని సామ్ షేర్ చేసిన జాబితాలో ఉంది. అంతేకాదు ఈ రాశుల వారు వృత్తిపరంగా మెరుగుపడతారని, బాగా డబ్బులు సంపాదిస్తారని కూడా ఉంది. ఇంకా నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని పొందుతారట. పిల్లల్ని కూడా పొందుతారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న లక్ష్యాలను కూడా పూర్తి చేస్తారట.ఆదాయ మార్గాలు పెంచుకోవడం, మరిన్ని అవకాశాలు సొంతం చేసుకుని మానసికంగా, శారీరకంగా బలంగా ఉంటారని అందులో ఉంది. ఇందులో ఉన్నవన్నీ జరగాలని కోరుకుంటున్నట్లు సామ్ ఈ సందర్భంగా తెలిపారు.



# అభిమానులకు అజిత్ విజ్ఞప్తి



తమిళ అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్ తన అభిమానులకు మరోసారి విజ్ఞప్తి చేశాడు. తనను (కడవులే అజిత్) దేవుడు అజిత్ అని పిలవవద్దని తెలిపాడు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా స్పెషల్ నోట్ విడుదల చేశాడు. ఇటీవల మూవీ ఈవెంట్‌లలో లేదా మీటింగ్స్‌లలో నన్ను (కా.. అజితే) కడవులే అజిత్ అని పిలుస్తున్నారు. ఈ పిలుపు నాకు ఇబ్బందిగా అనిపిస్తుంది. నేను ఇలాంటివి జీర్ణించకోలేకపోతున్నాను. దయచేసి ఇలా పిల వడం ఆపండి. నేను నా పేరుతో మాత్రమే పిలవడానికి ఇష్టపడతాను. అజిత్ అని పిలవండి చాలు.. ఇతరులను ఇబ్బంది పెట్టకుండా కష్టపడి పని చేయండి. మీ ఫ్యామిలీని జాగ్రత్తగా చూసుకోండి మరియు చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఉండండి. అంటూ అజిత్ రాసుకొచ్చా డు. అయితే అజిత్ ఇంతకుముందు కూడా ఇలాంటి ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. తనను తలా అని పిలవవద్దంటూ అభిమానులను కోరాడు. దీంతో అభిమానులకు మళ్లీ విజ్ఞప్తి చేయడంతో ఈ విషయం తమిళ ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది. సినిమాల విషయానికి వస్తే.. అజిత్ ప్రస్తుతం 'విదా ముయార్చి' సినిమాతో పాటు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. 'విదా ముయార్చి' సినిమాకు మాగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయిక నటిస్తుంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాకు 'మార్క్ ఆంటోని' ఫేమ్ అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది.


# విషయాన్ని సెన్సేషనల్ చేయకండి : విష్ణు




ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు.. అతడి కుమారుడు మంచు మనోజ్‌ల మధ్య గొడవ జరుగుతున్న విషయం తెలిసిందే. కుటుంబ వివాదం నేపథ్యంలో ప్రస్తుతం మోహన్ బాబు ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. అయితే ఈ విషయంపై తాజాగా మోహన్ బాబు పెద్ద కొడుకు మంచు విష్ణు స్పందించాడు. ప్రతి ఇంట్లోనూ సమస్యలు ఉంటాయి. ఆ సమస్యలు పరిష్కారం అవ్వాలని పెద్దలు కోరుకుంటారు. ఈ విషయంలో ఎవరో ఒకరు తగ్గుతారు అనేది ఒక హోప్ ఉంది. ఈ విషయంపై మాట్లాడటానికి చాలా ఎమోషనల్ అవుతున్నాను. మా నాన్న ఏదైనా తప్పు చేసి ఉంటే అది మమ్మల్ని విపరీతంగా ప్రేమించడం. నేను మీడియా మిత్రులకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా. ఈ విషయాన్ని సెన్సేషన్ చేయకండి. ప్రజల్లో మాకు గుర్తింపు ఉంది. ప్రజల్లోకి తీసుకువెళ్లడం కరెక్టే కానీ కొంతమంది వారి లిమిట్స్ దాటి వ్యవహారిస్తున్నారు. దీని వలన మా అమ్మ ఆస్పత్రిలో చేరింది. ఇంటికి పెద్ద కొడుకుగా నేను చాలా బాధపడుతున్నా. నిన్న జరిగిన ఘర్షణలో మా నాన్నకు కూడా గాయాలు అయ్యాయి. నేను కన్నప్ప పోస్ట్ ప్రోడక్షన్ వర్క్ కోసం అమెరికాలో ఉన్నప్పుడు ఇంట్లో గొడవ జరుగుతుందని నాకు ఫోన్ వచ్చింది. ఈ విషయం తెలియగానే అన్నీ ఆపుకోని వచ్చేశాను. కుటుంబం ఇంపార్టెంట్. నిన్న మార్నింగ్ ఇక్కడికి వచ్చాను. నేను లేని మూడు నాలుగు రోజుల్లో ఇంత జరిగింది. నిన్న జరిగిన ఘటనలో ఒక రిపోర్టర్‌కు గాయలు అయ్యాయి. ఇది అనుకోకుండా జరిగింది. ఉద్దేశపూర్వకంగా ఎవరిని హర్ట్ చేయాలి అనుకోలేదు దయచేసి మా నాన్నపై దుష్ప్రచారాలు చేయొద్దు అంటూ విష్ణు కోరాడు.

# బన్నీ నా బంగారం : రాజేంద్రప్రసాద్





అల్లు అర్జున్ నటించిన పుష్ప చిత్రంపై నటకిరీటి రాజేంద్రప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మ్యాగీ దర్శకత్వంలో శ్రీరామ్, మౌనిక రెడ్డి, అర్జున్ అంబటి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వెబ్ సిరీస్ హరికథ ఇందులో రాజేంద్రప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. అయితే ఈ సిరీస్ ప్రీ రిలీజ్ వేడుకలో పాల్గోన్న నటకిరీటి మాట్లాడుతూ.. కలియుగంలో వస్తున్న కథలు చూస్తున్నారు కదా.. నిన్న కాక మొన్న చూశాం.. వాడెవడో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే దొంగ (పుష్ప సినిమాలో అల్లు అర్జున్ పాత్ర).. వాడు హీరో.. హీరోల్లో అర్థాలు మారిపోయాయి.. నాకున్న అదృష్టం ఏంటంటే 48 సంవత్సరాలుగా నేను సమాజంలో మన చుట్టూ ఉన్న ట్వంటి పాత్రలతో డిఫరెంట్ హీరో అనిపించుకున్నా.. అంటూ కామెంట్ చేశాడు. అయితే రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలు పుష్ప 2 దిరూల్ మూవీని ఉద్దేశించి చేసినవే ఈ వ్యాఖ్యలు అంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. దీంతో ఈ వివాదం ముదరడంతో తాజాగా క్లారిటీ ఇచ్చాడు. తాను అల్లు అర్జున్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయలేదని తెలిపాడు. అల్లు అర్జున్ నా కొడుకు లాంటి వాడు. అతడిని అలా అంటానా. బన్నీ నువ్వు నా బంగా రం లవ్ యూ అంటూ రాజేంద్రప్రసాద్ తెలిపాడు. నేను పుష్ప సినిమాపై నెగిటివ్‌గా మాట్లాడానని వచ్చిన వార్తలు చూసి నవ్వుకున్నాను. ఇన్ని సంవత్సరాలుగా ఒక్క వివాదం లేదు కాదా కొత్త గా ఇది వచ్చింది అంటూ ఎంజాయ్ చేశాను. కానీ ఇది చేసింది ఎవరో కానీ వాడికి ఒక్కటే చెబుతున్నాను. అదిఅల్లుఅర్జున్‌ను ఉద్దేశించి అనలేదు. వాడు నాకొడుకు లాంటి వాడుఅంటూ చెప్పుకోచ్చాడు.